
నవతెలంగాణ 1
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శుక్రవారం 17 ఫిబ్రవరి 2023



గజ్వేల్ అభివృద్ధి బేస్: పంజాబ్ సీఎం భగవంత్ సింగ్‌మాన్



నవతెలంగాణ- గజ్వేల్

సీఎం కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధి చాలా బాగుందని పంజాబ్ సీఎం భగవంత్ సింగ్‌మాన్ అన్నారు. గురువారం గజ్వేల్ పట్టణంలోని పాండవుల చెరువు టూరిజం స్పాట్‌ను ఆయన సందర్శించి సంతోషం వ్యక్తం చేశారు. టూరిజం స్పాట్లు అభివృద్ధి బాగుందన్నారు. ఇంటింటికి తాగునీరు, రైతుల కోసం రెండు ప్రాజెక్టులు నిర్మించి దేశ చరిత్రలోనే నిలిచిపోయిన వ్యక్తి కేసీఆర్ అన్నారు. దేశంలోనే అభివృద్ధి గజ్వేల్ చిరునామాగా మారిందని చెప్పారు. గజ్వేల్ అభివృద్ధిని చూసి పంజాబ్‌లో అమలు చేస్తామన్నారు. విద్యా హబ్, సమీకృత కార్యాలయం, ఆడిటోరియం, సమీకృత మార్కెట్, రింగ్ రోడ్డు అద్భుతంగా ఉన్నాయని తెలిపారు. గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ జాకీర్, ఎంపీపీ అమరావతి, జడ్పిటిసి వంగా మల్లేశం తదితరులు ఉన్నారు.

త్వరలో కొండపోచమ్మ సాగునీరు విడుదల



నవ తెలంగాణ- దౌల్తాబాద్

త్వరలో కొండ పోచమ్మ సాగునీటిని రైతులకు అందిస్తామని మెదక్ ఎంపీ, సిద్దిపేట జిల్లా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని ఇందుప్రియల్, మామ షాపూర్, కోనాపూర్, దౌల్తాబాద్ గ్రామాలలో పర్యటించారు. కొండపోచమ్మ ప్రాజెక్టు నుంచి దిగువన ఉన్న మెదక్ జిల్లా రామయంపేట వరకు కాల్వల ద్వారా యాసంగి పంటలు ఎండిపోకుండా ఉండేందుకు కొండపోచమ్మ ప్రాజెక్టు నుంచి త్వరలో నీటిని విడుదల చేస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రణం శ్రీనివాస్ గౌడ్, వైస్ ఎంపీపీ మల్లీ శేఖర్‌రెడ్డి, సర్పంచులు లతా మధుసూదన్ రెడ్డి, చిత్తారి గౌడ్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఇటుక బట్టీల్లో బాలికలపై లైంగిక వేధింపుల ఘటనపై..

సమగ్ర విచారణ చేయాలి







- నిందితులను కఠినంగా శిక్షించాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అతిమేల మానిక్

నవతెలంగాణ-కల్హేర్

'నిజాంపేట్ మండలం దర్గా తండా ఇటుక బట్టీల్లో పని చేస్తున్న ఒరిస్సా బాలికలపై జరిగిన లైంగిక వేధింపులు ఘటనపై సమగ్ర విచారణ చేయాలి. బాలికలపై లైంగిక వేధింపులు రుజువైతే నిందితులను కఠినంగా శిక్షించాలి. ఎలాంటి లైసెన్స్ లేకుండా అక్రమంగా నడుస్తున్న ఇటుక బట్టీలను మూసివేయాలి' అని లని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్ డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అతిమేల మానిక్ డిమాండ్ చేశారు. గురువారం నిజాంపేట్ మండలంలోని దర్గాతండా శివారులోని కొనసాగుతున్న ఇటుక బట్టీల ప్రాంతాన్ని సీపీఎం, సీఐటీయూ, కేవీపీఎస్, డివైఎఫ్ఐ ప్రజాసంఘాల నాయకులతో కలిసి ఆయన సందర్శించారు. ఇటుకబట్టీ, ఒరిస్సా వలస కార్మికులు ఉంటున్న గుడిసెలను పరిశీలించారు. ఈ సందర్భంగా అతిమేల మానిక్ మాట్లాడుతూ ఒరిస్సా రాష్ట్రానికి చెందిన 72 కుటుంబాల వలస కార్మికులు గుత్తేదార్ ద్వారా దర్గా తండా ఇటుక బట్టీ యజమాని దగ్గర పని చేస్తున్నారని తెలిపారు. బాల కార్మికులతో పని చేయించడం నేరమన్నారు. ఇటుక బట్టీల యజమానులు తక్కువ కూలీతో కార్మికులతో పనులు చేయించుకుంటున్నారని తెలిపారు. ఇటుక బట్టీ యజమాని బాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడడం దుర్మార్గమన్నారు. ఈ ఘటనపై అధికారులు సమగ్ర విచారణ జరపాలన్నారు. లైంగిక వేధింపులు రుజువైతే నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. లైసెన్స్. పర్మిషన్ లేకుండా ఇటుక బట్టీ నడిపిస్తున్నా పట్టించుకునే వారే కరువయ్యారని ఆరోపించారు. ఆయా శాఖల అధికారులు మామూళ్ల మత్తులో జోగుతున్నారని విమర్శించారు. అనుమతులు లేకుండా ఇటుక బట్టీలను నడిపిస్తూ ప్రభుత్వ ఖజానాకు భారీ గండి కొడుతున్నారని తెలిపారు. మైనింగ్, లేబర్, రెవెన్యూ, వాల్టా, ఎలక్ట్రిసిటీ తదితర డిపార్ట్మెంట్ల నుంచి అనుమతులు లేకుండానే ఇటుక బట్టీలు నడిపిస్తున్నారని ఆరోపించారు. జిల్లా వ్యాప్తంగా అక్రమంగా నడుపుతున్న ఇటుక బట్టీలపై దాడులు నిర్వహించి మూసివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నారాయణఖేడ్ ఏరియా కమిటీ కార్యదర్శి చిరంజీవి.కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొరారి నరసింహులు. శంకర్.సంజీవ్.డివైఎఫ్ఐ నాయకులు రమేష్ .ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నలుగురిపై కేసు నమోదు

దర్గా తండాలోని ఎన్ఆర్‌బీ బ్రిక్స్‌లో పని చేస్తున్న 72 మంది ఒరిస్సా వలస కార్మికులను నిర్బంధించడం, ఏడుగురు బాలికలను లైంగికంగా వేధించినట్లు ఫిర్యాదు రావడంతో విచారించిన నారాయఖేడ్ పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. ఇటుక బట్టీ యజమానులు శంకర్, గంగారాం, రమేష్, పరమేశ్‌లపై 354, 354ఏ, ఐపీసీ పోక్సో యాక్ట్ చట్టం కింద కేసు నమోదు చేశారు. ఏడుగురు బాలికలను సఖీ కేంద్రానికి తరలించారు. లైంగిక వేధింపులకు సంబంధించిన ఆధారాల సేకరణతో పాటు ఇతర పరీక్షల నిమిత్తం సఖీ కేంద్రంలో శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలికలను ఉంచారు.

బాల కార్మికులతో పని చేయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు



నవతెలంగాణ-సంగారెడ్డి

'ఒరిస్సా ఇటుక బట్టీ కార్మికుల బాలికలపై లైంగిక వేధింపుల ఘటనపై సమగ్ర విచారణ చేయాలి. బాల కార్మికులతో పని చేయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి' అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు తెలిపారు. గురువారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గొల్లపల్లి జయరాజ్ మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా నిజాంపేట్ మండలం దర్గా తండా ఇటుక బట్టీలో పని చేస్తున్న ఒరిస్సా కార్మికుల బాలికలపై జరిగిన లైంగిక వేధింపులు ఘటనపై సమగ్ర విచారణ జరపాలన్నారు. నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. ఎలాంటి లైసెన్స్ లేకుండా అక్రమంగా నడుస్తున్న ఇటుక బట్టీలను మూసి వేయాలని డిమాండ్ చేశారు. ఒరిస్సా రాష్ట్రం చెందిన 72 కుటుంబాలు వలస కార్మికులు గుత్తేదార్ ద్వారా దర్గా తండా ఇటుక బట్టీ యజమాని దగ్గర పని చేస్తున్నారని తెలిపారు. బాల కార్మికులతో పని చేయించడం నేరమని చట్టం చెబుతున్నా ఇక్కడ అమలు చేయడం లేదన్నారు. బాలికలపై లైంగిక వేధింపులు దుర్మార్గమన్నారు. లైసెన్స్‌లు లేకుండా ప్రభుత్వ ఖజానా గండి కొడుతున్నా పట్టించుకునే వారే లేరన్నారు. మైనింగ్, లేబర్, రెవెన్యూ, వాల్టా, ఎలక్ట్రిసిటీ తదితర డిపార్ట్మెంట్ల నుంచి అనుమతులు తీసుకోకుండానే ఇటుక బట్టీలను నడుపుతున్నారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అక్రమంగా నడుపుతున్న ఇటుక బట్టీలపై దాడులు నిర్వహించి మూసి వేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బి.యాదవరెడ్డి, నాయకులు అశోక్, బాబూరావు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

రియల్టర్లు తీసుకున్న భూమిని పేదలకు పంచాలి



నవతెలంగాణ-చేర్యాల

మండల పరిధిలోని తాడూరు గ్రామంలో 219, 197, 198 సర్వే నంబర్లలో రైతుల వద్ద ఉన్న భూమిని 30 సంవత్సరాల క్రితం ప్రభుత్వం కొనుగోలు చేసి బడుగు బలహీన వర్గాలకు తలా ఒక్కరికి ఎకరం చొప్పున పంపిణీ చేశారని సర్పంచ్ నగ్ర ప్రేమల మహేందర్ రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఆ భూమిని ప్రస్తుతం కొందరు రియల్టర్లు పట్టా చేసుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని ఆరోపించారు. కలెక్టర్ స్పందించి ఆ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని భూమిలేని పేదలకు పంపిణీ చేయాలని కోరారు.

కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని తోటపల్లి, వీరాపూర్, లక్ష్మీపూర్, బేగంపేట, వడ్లూర్ గ్రామాల్లోని లబ్ధిదారులకు గురువారం ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఎంపీపీ నిర్మల,ఏఎంసీ చైర్మన్ రాజయ్య, సర్పంచులు, ఎంపీటీసీలు, అనిత, తిరుపతి రెడ్డి, సంజీవ రెడ్డి, మండలాధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, ఏఎంసీ, పీఏసీఎస్ డైరెక్టర్లు దీటీ రాజు, బాలనర్సు, బీఆర్ఎస్ యువజన నాయకులు మోహన్, సుదర్శన్, తిరుపతి, నాయకులు బోయినిపల్లి శ్రీనివాస్ రావు, శ్రీనివాస్ గుప్తా, సుదీర్ రావు, రాజిరెడ్డి, మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన రెడ్డి సుశీల ,ముక్కెర రవి ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందగా ఎమ్మెల్యే రసమయి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.

అప్పుల బాధతో కౌలు రైతు ఆత్మహత్య



నవతెలంగాణ-అక్కన్నపేట

అప్పుల బాధ తాళలేక కౌలు రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... అక్కన్నపేట మండలం గోవర్ధనగిరి గ్రామానికి చెందిన ఈసంపల్లి భూమయ్య(60) తనకున్న కొంత భూమిని అమ్మి ఇద్దరు కూతుళ్ల పెళ్లి చేశారు. ఈసంపెల్లి శ్రీనివాస్‌కు చెందిన పది ఎకరాల భూమిని కొన్ని సంవత్సరాల నుంచి కౌలుకు చేస్తున్నారు. సాగు కోసం రూ.5 లక్షల అప్పులు చేశారు. ఈ అప్పులకు కనీసం మిత్తిలు కూడా కట్టలేక మనోవేదనకు గురై ఈ నెల 10న మధ్యాహ్నం పురుగుల మందు తాగారు. విషయం తెలుసుకున్న తన భార్య కనుకవ్వ వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి అతన్ని తరలించారు. మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ విజయ క్రిటికల్ కేర్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడే వారం రోజులుగా చికిత్స పొందుతూ గురువారం ఉదయం 8 గంటలకు మృతి చెందారు. భార్య ఫిర్యాదు మేరకు ఎస్ఐ తాండ్ర వివేక్ కేసు నమోదు దర్యాప్తు చేపట్టారు.

నర్మెటను సందర్శించిన ట్రైనీకలెక్టర్



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం నర్మెట్ట గ్రామాన్ని ఎకనామికల్ సర్వే గురించి ట్రైనీ కలెక్టర్ ఫైజా అహ్మద్ సందర్శించారు. రైతు వేదికలో రైతులతో అదే విధంగా మహిళా సంఘాలతో మాట్లాడి గ్రామంలోని వివిధ పనుల గురించి, గ్రామంలో జరుగుతున్నటువంటి ప్రభుత్వ పథకాలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, సర్పంచ్ అబ్దుల్ అజీజ్, వార్డ్ మెంబర్లు, గ్రామ పంచాయతీ సెక్రెటరీ సురేష్, ఈసీ పాషా, శ్రీనివాస్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నిరుపేద వివాహానికి సామగ్రి అందజేత



నవ తెలంగాణ-మద్దూరు

మండలంలోని లద్నూర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన మంద యాదయ్య కుమార్తె ప్రియాంక వివాహానికి ఆర్థిక చేయూత టీమ్ తరుపున 20, వేల విలువచేసే బడి బాసాన్లు వంట సామాగ్రినీ అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్కడైనా సరే ఆపదలో ఉన్నవారికి నిరుపేదలకు సహాయం చేయడానికి ఆర్థిక చేయూత టీమ్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలియజేశారు. కార్యక్రమంలో ఆర్థిక చేయూత సభ్యులు పోయిల రమేశ్, దుబ్బాసి రమేశ్, రాము, గణేశ్ పాల్గొన్నారు.

కరోనా వారియర్ అవార్డు గ్రహీతకు సన్మానం



నవతెలంగాణ-నంగునూరు

కరోనా కష్ట కాలంలో పేద ప్రజలకు చేసిన సేవలను గుర్తించి కరోనా వారియర్ అవార్డ్ గ్రహీత సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు రాగుల కనకయ్యను గురువారం నంగునూరులో సన్మానించారు. టీపీసీసీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దేవులపల్లి యాదగిరి సన్మానించి అవార్డ్ అందజేశారు. నల్ల పోచమ్మ ఆలయ కమిటీ చైర్మన్ కోల మహేందర్ గౌడ్, అడ్వకేట్ సాదుల ఆత్మ రాములు, చెలికాని మల్లేశం, కోల ఉమాకర్ గౌడ్, భాస్కర్ గౌడ్,అనరాజు నాగరాజు,రాగుల కృష్ణ , శ్రీధర్ గౌడ్,ప్రభాకర్ గౌడ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్



నవతెలంగాణ-ఐడీఏ బొల్లారం

'కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి. కనీసం వేతనం రూ.26 వేలు ఇవ్వాలి. సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మార్చి 1న చలో లేబర్ కమిషన్ ఆఫీస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి' అని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్ అన్నారు. ఐడీఏ బొల్లారంలోని వివిధ పరిశ్రమల కార్మికులతో గురువారం సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కనీస వేతనం రూ.26 వేలు నిర్ణయించాలని డిమాండ్ చేశారు. అన్ని జీవోలను తక్షణమే సవరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడిదారుల పక్షం కాకుండా, కార్మికల పక్షం ఉండాలన్నారు. 10 సంవత్సరాల నుంచి కార్మికుల జీవోలు సవరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు, ధరలేమో ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. కాంటాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. అనేక పరిశ్రమంలో రూ.7 వేల నుంచి రూ.9 వేలు మాత్రమే చెల్లిస్తున్నారని అన్నారు, ఇప్పుడున్న జీవోల ప్రకారం రూ.110 వేలు చెల్లించాల్సి ఉండగా తక్కువ చెల్లిస్తున్నారన్నారు. అనేక కంపెనీలలో ఈఎస్ఐ, పీఎఫ్, వారాంతపు సెలవులు, క్యాంటీన్, బోనస్ తదితర సౌకర్యాలు ఏవీ లేవన్నారు. 12 గంటల డ్యూటీ చేయించడం కూడా దుర్మార్గమన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కె.రాజయ్య, సురేందర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆటో షో అదుర్స్

సాంకేతిక-సాంస్కృతికోత్సవాలతో సందడిగా మారిన గీతం



నవతెలంగాణ - పటాన్‌చెరు

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాద్ ప్రాంగణంలో నిర్వహిస్తున్న ప్రమాణ-2023 గురువారం కనులు మిరిమిట్లు గొలిపిన ఆటోషోతో శ్రీకారం చుట్టింది. వాయిద్యాల హెూరు, కుర్రకారు హుషారు ప్రాంగణాన్ని సందడిగా మార్చింది. ప్రముఖ కొరియోగ్రాఫర్ ఆర్యన్ శర్మ (కింగ్స్ యునైటెడ్ ఇండియా) డాన్స్ వర్క్ షాప్ విద్యార్థులలో ఉత్సాహాన్ని నింపింది. ఇక ఆర్ట్ ఎటాక్, ఐడియాథాన్, హ్యాకథాన్లు విద్యార్థుల మేథకు పదును పెట్టాయి. వక్తృత్వ నైపుణ్యాన్ని వెలికితీసేలా యూత్ పార్లమెంట్, నూతన ఆలోచనలను ప్రేరేపించేలా ఒకరోజు వ్యవస్థాపకుడు కార్యక్రమాలు సాగాయి. మండల ఆర్ట్ శిక్షణ విద్యార్థుల సృజనాత్మకతను మరింత పెంచింది. షార్ట్ ఫిల్మ్ ప్రదర్శన విద్యార్థుల్లోని దర్శకత్వ నైపుణ్యాలు, సృజనాత్మక ఆలోచనలను వెల్లడించింది. ఆడీ, బీఎండబ్ల్యూ, ఇసూజు, కియా వంటి అత్యాధునిక, ఖరీదైన కార్లు, బీఎండబ్ల్యూ, సుజుకీ ఇంట్రీడర్, హార్లీ డేవిడ్సన్, సీబీజెడ్, కవాసాకి వంటి బైకులు, రెండు సెక్షిళ్ళు ప్రాంగణంలో సందడి చేశాయి. బృంద నృత్యాలు, పాటలు, కీబోర్డు, వివిధ రకాల వాద్య పరికరాలతో సాంస్కృతి కార్యక్రమాలు హెూరెత్తాయి. ఈ కార్యక్రమాల అనంతరం 'బ్యాండ్ నెట్ - బ్యాండ్ ఎల్జియమ్' పేరిట సాగిన విన్యాసం ప్రమాణకే తలమానికంగా నిలిచింది. ఆ తరువాత నిర్వహించిన 'సెలెస్ట్రా-రన్వే కాంటెస్ట్' సందర్శకులను సంభ్రమాశ్చర్యాలకు గురి చేసింది. అధునాతన ఒరవడితో పాటు సంప్రదాయాలకు అనుగుణంగా రూపొందించిన వస్త్రాలు, లయబద్ధ సంగీతం అందరిలో ఉత్సాహాన్ని నింపింది. ప్రదర్శన ఆసాంతం కనువిందు చేసింది.జంట నగరాల చుట్టుపక్కలున్న పలు కళాశాలల నుంచి తరలివచ్చిన దాదాపు ఐదారు వేల మంది విద్యార్థులు రెండవ రోజు ప్రమాణ కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. పలు అంశాలలో పోటీపడి తమ సామర్థ్యాన్ని పరీక్షించుకున్నారు. ప్రమాణ పేరిట నిర్వహిస్తున్న ఈ మూడు రోజుల ఉత్సవాలు శుక్రవారం సాయంత్రం భారత్ లోనే పేరొందిన ప్రముఖ డీజే లాస్ట్ స్టోరీస్, ఇటలీ నుంచి వస్తున్న ప్రపంచ ప్రసిద్ధ తెరి మికో నిర్వహించనున్న సంగీత హెూరుతో ముగియనున్నాయి.



బీరంగూడ శైవక్షేత్రం ముస్తాబు

నవతెలంగాణ-అమీన్‌పూర్

మహాశివరాత్రి వేడుకలకు బీరంగూడ శైవక్షేత్రం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలో బీరంగూడ గుట్టపై వెలిసిన భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయాన్ని శివరాత్రి ఉత్సవాలకు ముస్తాబు చేశారు. ఉత్సవాలు 17 నుంచి 21 తేదీ వరకు నిర్వహించనున్నారు. విద్యుద్దీప కాంతుల్లో శివాలయాలు దేదీప్యమానంగా వెలిగిపోతున్నాయి. భారీగా తరలి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. దేవాలయం ముందు భారీ షెడ్డు వేశారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని తాగునీరు, మరుగుదొడ్లు, మూత్రశాలలు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. వాహనాల పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నారు. గుట్టపై వెళ్లడానికి రోడ్డు మరమ్మతులు చేపట్టారు. ఆలయ ఆవరణలో వ్యాపారులు షాపులు ఏర్పాటు చేసుకుంటున్నారు. వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకుని ఆలయ ఆవరణలో చలువ పందిళ్ల ఏర్పాట్లు చేస్తున్నారు. పోలీసు శాఖ బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నది. ఏర్పాట్లను అమీనపూర్ మున్సిపల్ కమిషనర్ సుజాత పర్యవేక్షిస్తున్నారు. ఉత్సవాలకు మంత్రులు హరీశ్‌రావు, ఇంద్రకరణ్‌రెడ్డి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, మండలి ప్రొటెం మాజీ స్పీకర్ భూపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. శుక్రవారం ఉదయం ఆలయ ప్రదక్షిణ, గణపతిపూజ, పుణ్యహావాచనం, అఖండ దీపారాధన, ధ్వజారోహణం, నవగ్రహారాధన, రుత్విక్ వరుణ అంకురారోహణ, నాందీ సమారాధన, మహాన్యాస పూర్వక ఏకవారాభిషేకం, అమ్మవారికి సహస్ర కుంకుమార్చనతో పాటు స్వామివారికి బిల్వార్చన, హారతి, పూజా కార్యక్రమాలు వైభవంగా జరుగుతాయి. 18న మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, ధర్మ దర్శనం, మహామండపంలో ప్రత్యేక పూజలు, నవగ్రహ పూజ, హనుమత్ పూజ, అమ్మవారికి ప్రత్యేక అలంకరణ, కుంకుమార్చన, హారతి, మంత్రపుష్పం, లింగోద్భవ సమయంలో స్వామి వారికి ఏకవార రుద్రాభిషేకం తదితర పూజా కార్యక్రమాలు ఉంటాయి. 19న నిత్యపూజ, స్వామి వారికి రుద్రాభిషేకం, అనంతరం ఉదయం 10.45 గంటలకు భ్రమరాంబ మల్లికార్జున స్వామి కల్యాణం, సాయంత్రం రథోత్సవం నిర్వహిస్తారు. 20న నిత్యపూజ, స్వామివారికి రుద్రాభిషేకం, ఉదయం 10.00 గంటలకు స్వామి వారి వసంతోత్సవం, శివ సహస్రనామ స్తోత్ర పారాయణం, స్వామివారికి భస్మాలంకరణ, బిల్వార్చన, పల్లకీసేవ, తీర్థప్రసాద వితరణ ఉంటుంది. 21న స్వామి వారికి పంచామృతాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన, పూర్ణాహుతి ,రుత్వికులకు సన్మానం, అనంతరం స్వామివారి పవళింపు సేవతో ఉత్సవాలు ముగుస్తాయి. బీరంగూడ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను ప్రతి ఏటా పెద్దఎత్తున నిర్వహిస్తామని చైర్మన్ ఏనుగు తులసీ రెడ్డి తెలిపారు. 5 లక్షల మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉందన్నారు. పకడ్బందీగా ఏర్పాట్లు చేశామని ఆలయ ఈఓ శశిధర్ తెలిపారు. అడుగడుగునా మున్సిపాలిటీ పర్యవేక్షణ ఉంటుందని మున్సిపల్ కమిషనర్ సుజాత తెలిపారు. ఉత్సవాల సందర్భంగా అవాంఛనీయ ఘటనలు జరగకుండా బందోబస్తు చర్యలు తీసుకుంటున్నామని సీఐ శ్రీనివాసులు తెలిపారు.



బ్యాంకు సేవలు అందరికీ అందాలి: మంత్రి

నవ తెలంగాణ-సిద్దిపేట అర్బన్

బ్యాంకు లావాదేవీలతో పాటు ప్రభుత్వ పథకాలను కూడా ప్రజలకు అందించడంలో బ్యాంకు ముందంజలో ఉండాలని మంత్రి హరీశ్‌రావు అన్నారు. గురువారం సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాలలో ఐడిబిఐ బ్యాంకును మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐడిబిఐ బ్యాంక్ సిద్దిపేట పరిధి పొన్నాలలో ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. పొన్నాల గ్రామ ప్రజలతో పాటు సిద్దిపేట పట్టణ ప్రజలకు కూడా బ్యాంక్ సేవలు అందించాలన్నారు. బ్యాంకు ద్వారా ప్రజలకు సేవలు అందించడానికి పూర్తి సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో సుడా చైర్మన్ రవీందర్ రెడ్డి, ఎంపీపీ సవిత ప్రవీణ్ రెడ్డి, స్థానిక సర్పంచ్ తన్నీరు రేణుక శ్రీనివాస్, ఐడిబిఐ బ్యాంక్ జనరల్ మేనేజర్ వాసుదేవన్, ఎంపీటీసీ మమతా యాదగిరి, స్థానిక నాయకులు సంపత్ యాదవ్, టిఆర్ఎస్ అర్బన్ శాఖ అధ్యక్షులు ఎద్దు యాదగిరి బ్యాంక్ మేనేజర్ అనిల్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

సమష్టి కృషితోనే సిద్దిపేటకు ఐఎస్ఓ సర్టిఫికెట్లు

నవ తెలంగాణ-సిద్దిపేట

ప్రజల భాగస్వామ్యం, పారిశుధ్య కార్మికుల సహకారం, మున్సిపల్ అధికారులు, మున్సిపల్ కౌన్సిల్ సభ్యుల సమష్టి కృషితోనే సిద్దిపేట మున్సిపాలిటీకి మూడు ఐఎస్ఓ సర్టిఫికెట్లు వచ్చాయని ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. సిద్దిపేట మున్సిపాలిటీకి ఐఎస్ఓ ప్రతినిధి శివయ్య అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఐఏఎస్ సర్టిఫికెట్లు అందుకుంటున్నందుకు శుభాకాంక్షలు తెలిపారు. అవార్డు రావడం మరింత బాధ్యతను పెంచిందని, ఆకుపచ్చ, ఆరోగ్య, వైద్య, సిద్దిపేటను తయారు చేసుకున్నామని అన్నారు. ప్రజలు తడి, పొడి, హానికర చెత్తను వేరువేరుగా ఇవ్వడంతోనే ఈ అవార్డులు వచ్చాయన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు, మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి, వైస్ చైర్మన్ కనకరాజు, మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.



ఎస్సీ హాస్టల్ వార్డెన్‌ను సస్పెండ్ చేయాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్



నవతెలంగాణ-చేర్యాల

అవినీతికి పాల్పడుతున్న మద్దూరు ఎస్సీ హాస్టల్ వార్డెన్ రమణా రెడ్డి ని సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేర్యాల మండల కేంద్రంలో గురువారం ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశంలో ప్రశాంత్ మాట్లాడుతూ అనేక అవినీతి తప్పుడు లెక్కలతో బిల్లులను కాజేస్తూ హాస్టల్‌కు రాకుండా రాజకీయాలు చేసుకుంటూ పబ్బం గడుపుతున్న వార్డెన్ రమణారెడ్డిపై గత నెల రోజులుగా ఆధారాలతో సహా జిల్లా కలెక్టర్, ఎస్సీ వెల్ఫేర్ జిల్లా అధికారికి వినతిపత్రాలు అందించినా అతన్ని సస్పెండ్ చేయకుండా కాపాడుకుంటూ వస్తున్నారని ఆరోపించారు. వార్డెన్‌పై చర్యలు తీసుకోకుండా కాపాడుతున్నారంటే అందులో మతలబు ఏంటని ప్రశ్నించారు. గతంలో దుద్దెడ హాస్టల్‌లో విధులు నిర్వహించిన ఈ వార్డెన్ హాస్టల్‌లో ఉంటామనుకున్న విద్యార్థులను కూడా కొట్టి మరి హాస్టల్ మూసివేత కారణమయ్యాడని గుర్తు చేశారు. 23 మంది విద్యార్థులు ఉంటే 80 మంది ఉన్నట్లుగా హాజరు పట్టికలో చేశారని, విద్యార్థులకు ఆదివారం పూట పెట్టాల్సిన చికెన్ పెట్టకుండా బిల్లులు కాజేసాడని తెలిపారు. అలాంటి వార్డెన్‌ను సస్పెండ్ చేయకుండా ఉన్నతాధికారులు ఎందుకు కాపాడుతున్నారన్నారు. అతన్ని సస్పెండ్ చేయకుంటే ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్లో నిద్రిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు ఆముదాల రంజిత్ రెడ్డి, కార్యదర్శి సుద్దాల భాస్కర్,నాయకులు గుండె అరుణ్, శేఖర్, అరవింద్, మహేష్, హరిక పాల్గొన్నారు.

చెరువులో దూకి ప్రేమికుల ఆత్మహత్య





నవతెలంగాణ-రామాయంపేట

చెరువులో దూకి ప్రేమ జంట ఆత్మహత్య చేసుకున్న ఘటన నార్సింగి మండల కేంద్రంలో జరిగింది. రామాయంపేట సీఐ చంద్రశేఖర్ రెడ్డి కథనం ప్రకారం... ఈ నెల 13న గ్రామానికి చెందిన ఖలీల్‌తో కలిసి కల్పన ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. కల్పన కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. బుధవారం నార్సింగి చెరువు వద్ద బైకు, వీరి చెప్పులు లభ్యమయ్యాయి. గాలింపు చర్యలు చేపట్టారు. గురువారం ఉదయం చెరువులో మృతదేహాలు గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృత దేహాలను బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఖలీల్, కల్పన గతంలో వీరిద్దరూ ప్రేమించుకున్నారు. కల్పనకు ఆమె తల్లిదండ్రులు వేరొక వ్యక్తితో రెండు నెలల క్రితం వివాహం జరిపించారు. ఈ నెల 13న గ్రామానికి వచ్చిన కల్పన కలీల్‌తో కలిసి ఇంటి నుంచి వెళ్లిపోయింది. గురువారం స్థానిక చెరువులో వాళ్లిద్దరూ శవమై తేలారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు.

ఆశ వర్కర్లకు కనీస వేతనం అమలు చేయాలి



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

రాష్ట్రంలో పని చేస్తున్న ఆశ వర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు జి. భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల పరిధిలోని రామక్క పేట, తిమ్మాపూర్ పీహెచ్సిల నుండీ సీఐటీయూ ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నాకు గురువారం వెళుతున్న ఆషా వర్కర్ల వాహనాలకు జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సుమారు 26 వేల మంది ఆశా వర్కర్లు పని చేస్తున్నారని తెలిపారు. 18 సంవంత్సరాల నుంచి రాష్ట్రంలోని పేద ప్రజలకు ఆరోగ్య సేవలందిస్తున్నారని తెలిపారు. పారితోషికాల పనితో పాటు పారితోషికాలు లేని అనేక అదనపు పనులు ఆశాలు చేస్తున్నారని తెలిపారు. కంటి వెలుగు, లెప్రసీ తదితర పనులు చేస్తున్నారని తెలిపారు. ఆశాలకు నేటికీ ఫిక్సిడ్ వేతనం అమలు చేయడం లేదని విమర్శించారు. పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత, కనీసం ప్రసూతి సెలవులు కూడా ప్రభుత్వం నేటికీ నిర్ణయం చేయలేదన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఇస్తున్నట్లు తెలంగాణ రాష్ట్రంలో కూడా ఆశాలకు రూ.10 వేల ఫిక్సిడ్ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకనుగుణంగా కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ దుబ్బాక టౌన్ కన్వీనర్ కొంపెల్లి భాస్కర్, ఆషా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మంజుల, భాగ్యలక్ష్మీ, చెంద్రకళ,శ్యామల, శోభ, దేవలక్ష్మీ,రజిత,మమత, అనిత తదితులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 2

సంగారెడ్డి

శుక్రవారం 17 ఫిబ్రవరి 2023



భారతి నగర్ డివిజన్‌ను సందర్శించిన జోనల్ కమిషనర్

నవతెలంగాణ-రామచంద్రాపురం



భారతినగర్ డివిజన్‌ను జీహెచ్‌ఎంసీ జోనల్ కమిషనర్ శంకరయ్య గురువారం కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి మరియు అధికారులతో కలిసి సందర్శించారు. డివిజన్లోని ఎల్‌ఐసి, ఎంఐజి, అన్నమయ్య ఎంక్లావ్, మాక్స్ సొసైటీ తదితర ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను జోనల్ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ భారతి నగర్ డివిజన్ కు నిధులు కేటాయించాలని పలు ప్రతిపాదనలు చేయగా వాటికి జోనల్ కమిషనర్ సా నుకూలంగా స్పందించారని తెలిపారు. అధికారులు ఈఈ శంకర్, డీఈ పీర్ సింఘ్, ఏఈ చంద్రశేఖర్ వివిధ కాలనీ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకలో పాల్గొన్న జెడ్పీ చైర్‌పర్సన్, ఎమ్మెల్యే

నవతెలంగాణ-కల్హేర్



మండలంలోని కృష్ణాపూర్ గ్రామానికి చెందిన జిల్లా కో ఆప్షన్ సభ్యులు డాక్టర్.అలి కుమారుడి వివాహం నారాయణఖేడ్ పట్టణంలోని రెహమాన్ ఫంక్షన్ హాల్లో గురువారం జరిగింది. ఈ వివాహ వేడుకలో జెడ్పీ చైర్‌పర్సన్ పట్లోళ్ల మంజుశ్రీ జైపాల్ రెడ్డి, ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డిలు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఎమ్మెల్యే తనయుడు, బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు ఎంబీఆర్ ఫౌండేషన్ చైర్మెన్ మహారెడ్డి రోషన్ రెడ్డి, నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మెన్ రమావత్ రాంసింగ్, జెడ్పీటీసీలు నర్సింహారెడ్డి, రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మున్సిపల్ చైర్మెన్ రుబీనా నజీబ్, కౌన్సిలర్లు స్వప్న అభిషేక్ షెట్కార్, మూడ సంధ్యారాణి రామకృష్ణ, నర్సింలు, ఖానాపూర్ సర్పంచ్ సట్టి గోపాల్ రెడ్డి, బీఆర్ఎస్ నియోజకవర్గ అధ్యక్షులు అంజా గౌడ్, పాత్రికేయులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

చేనేత జౌళి శాఖలో దరఖాస్తులకు ఆహ్వానం

నవతెలంగాణ-సంగారెడ్డి

చేనేత జౌళి శాఖలో దరఖాస్తులకు ఆహ్వానిస్తున్నట్టు సహాయ సంచాలకులు విజయ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్‌హెచ్‌డీపీ-సిడిపి పథకం కింద క్లస్టర్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ 15 పోస్టులు భర్తీ చేయనున్నట్టు పేర్కొన్నారు. (సిడిఈ) కాల పరిమితి 3 ఏండ్లు, ఐఐహెచ్‌టి నుంచి చేనేత టెక్నాలజీ డిహెచ్‌టి డిప్లొమాలో ఉత్తీర్ణత కలిగి ఉండాలన్నారు. దరఖాస్తుదారు చేనేత రంగంలో రెండేండ్లు అనుభవం కలిగి ఉండాలన్నారు. కన్సాల్డేటెడ్ జీతం రూ.24,000 ఉంటుందన్నారు. దరఖాస్తులు అందజేయడానికి ఈనెల 25 చివరి తేదీ అన్నారు. ఇతర వివరాలకు www.handtex.telangana.gov.inలో చూడాలన్నారు.



మహాశివరాత్రి ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-అమీన్‌పూర్

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో నిర్వహించే జాతర ఉత్సవాల ఏర్పాట్లను గురువారం సాయంత్రం పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పరిశీలించారు. భక్తుల సంఖ్యకు అనుగుణంగా ఏర్పాట్లు పూర్తిచేసి, అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ఉత్సవాలను విజయవంతం చేయాలని సూచించారు. మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, అమీన్పూర్ ఎంపీపీ దేవానందం, ఆలయ కమిటీ చైర్మన్ తులసి రెడ్డి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఆలయ కమిటీ డైరెక్టర్లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



కస్టమర్లకు నాణ్యమైన సేవలు అందించాలి

నవతెలంగాణ-అమీన్‌పూర్

వ్యాపారంలో కస్టమర్లకు తగినంత గౌరవం అందించి నప్పుడు వారి వ్యాపారం దినదినాభివృద్ధి చెందుతుందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. గురువారం మున్సిపాల్టీ పరిధిలోని బీరంగూడ కృష్ణారెడ్డి పేటకు వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఏర్పాటు చేసిన సంతోష్ దాబాను ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమీన్పూర్ మున్సిపాల్టీ రోజు రోజుకి ఎంతో అభివృద్ధి చెందుతున్నదన్నారు. అనేక రాష్ట్రాలకు చెందిన ప్రజలు ఇక్కడ నివసించడం జరుగుతుందన్నారు. కావున ప్రజలు వారి అవసరాల కోసం హెూటల్ కీ వస్తుంటారని వారికి తగినంత నాణ్యతతో కూడిన మంచి రుచికరమైన భోజనాన్ని వారికి అందిం చాలని కోరారు. అనంతరం కో ఆప్షన్ సభ్యులు యూనిస్ ఆధ్వ ర్యంలో హెూటల్ నిర్వాహకులు ఎమ్మెల్యేకు వారి సాంప్రదాయ పద్ధతుల్లో ఘన సన్మానం నిర్వహించారు. చైర్మెన్ తుమ్మల పాండురంగారెడ్డి, పలువురు కౌన్సిలర్లు, వివిధ పార్టీల నాయకులు, వివిధ కాలనీల వాసులు తదితరులు పాల్గొన్నారు.



కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-కల్హేర్

మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 15 మంది లబ్ధిదారులకు కల్హేర్ రైతు వేదికలో గురువారం షాదీ ముబారక్, కల్యాణ లక్ష్మి చెక్కులను కల్హేర్ మండల జడ్పీటీసీ నరసింహారెడ్డి, ఎమ్మెల్యే తనయుడు ఎంబీఆర్ ఫౌండేషన్ చైర్మన్ రోషన్ రెడ్డి, ఎంపీపీ తనయులు జలంధర్‌తో కలిసి పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పేద కుటుంబాలకు ఆడ పిల్లల పెండ్లిళ్ల భారం కావొద్దనే ఉద్దేశంతో ఈ పథకాలను ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. బాచేపల్లి పీఏసీఎస్ చైర్మెన్ సంగారెడ్డి, మండల తహసిల్దార్ నాగేశ్వరరావు, సర్పంచ్‌లు పద్మ బాపూజీ, మండల మాజీ వైస్ ఎంపీపీ అంజిరెడ్డి,పార్టీ మండల ఉపాధ్యక్షులు ఎన్.యాకోబ్, సర్పంచ్ శ్రవణ్‌కుమార్, కృష్ణాపూర్ సర్పంచ్ కిష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌వీ ఫౌండేషన్, తెలుగు వెలుగు సాహిత్య వేదిక ఆధ్వర్యంలో ఉగాది సాహితీ సంబురాలు



నవతెలంగాణ-పటాన్‌చెరు

ఎస్‌వీ ఫౌండేషన్-తెలుగు వెలుగు సాహిత్య వేదిక సంయుక్త ఆధ్వర్యంలో ఉగాది సాహితీ సంబరాలు-శతాధిక కవులకు పురస్కారాలు, కవితా పోటీలను నిర్వహించనున్నట్టు ఎస్‌వీ ఫౌండేషన్ చైర్మెన్ మోటూరి నారాయణరావు, తెలుగు వెలుగు సాహిత్య వేదిక జాతీయ అధ్యక్షులు పీఆర్ఎస్ఎస్ఎన్ మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఉగాది కవితా పోటీలను తెలుగు వెలుగు సాహిత్య వేదిక ప్రధాన సలహాదారులు కిలపర్తి దాలి నాయుడు మాస్టారు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు మీసాల చిన గౌరి నాయుడు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బిహెచ్‌వి రమాదేవి, తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు నవనీత రవీందర్, తెలుగు వెలుగు సాహిత్య వేదిక గౌరవ అధ్యక్షులు లంకా వెంకటస్వామి, గంటా మనోహర్ రెడ్డి,పిళ్ళా వెంకట రమణ మూర్తి, డాక్టర్ గౌరవ రాజు సతీశ్ కుమార్ పర్యవేక్షణలో హైదరాబాద్ నగర శివార్లలోని పటాన్‌చెరులో నిర్వహిస్తారన్నారు. విజేతలకు సంస్థ తరపున బహుమతులను, ఉత్తమ కవులకు బిరుదులు ప్రదానం చేస్తారన్నారు. అలాగే 116 ఉత్తమ కవితలను ఎంపిక చేసి ఉగాది పంచాంగంతో పాటు ఉగాది షడ్రుచులు, కవితా సంకలనం పుస్తకావిష్కరణ కార్యక్రమం ప్రముఖులతో నిర్వహిస్తారన్నారు. ఉగాది సాహితీ సంబరాలలో కవితా పోటీలలో కవితా అంశాలు.. 1) ఉగాది 2) తెలుగు భాష 3)మన సంస్కృతి, సంప్రదాయాలు 4)మహిళా సాధికారత 5) సామాజిక స్ఫూర్తిదాయక కవితలు అంశాల్లో ఏదోకటి ఎంచుకుని కవిత రాయాలన్నారు. ప్రథమ శ్రేణి కవితకు రూ.3,116 నగదు బహుమతి, బిరుదు ప్రదానం, ప్రశంసా పురస్కారం, జ్ఞాపికా సత్కార, ద్వితీయ శ్రేణి ఉత్తమ కవితకు రూ.2,116 నగదు బహుమతి, బిరుదు ప్రదానం, ప్రశంసా పురస్కారం, జ్ఞాపికా సత్కారం, తృతీయ శ్రేణి కవితకు రూ.1,116 నగదు బహుమతి, బిరుదు ప్రదా నం, ప్రశంసా పురస్కారం, జ్ఞాపికా సత్కారం ఉంటుందన్నారు. మరో 10 ఉత్తమ కవనాలకు సమ్మోహన కవితగా పరిగణిస్తూ ప్రోత్సాహ కవితలకు కవన కిరణం బిరుదు ప్రదానంతో పాటు రూ.516 నగదు బహుమతి ప్రశంసా పురస్కారం జ్ఞాపికా సత్కారం, 116 ఉత్తమ కవితలకు కవి శ్రేష్ఠ బిరుదు ప్రదానం ప్రశంసా పురస్కారం జ్ఞాపికా సత్కారం నిర్వహిస్తారన్నారు. కవితలను ఈనెల 20వలోపు పోటీ కవితలను 9346250304 నెంబర్‌కు వాట్సప్ ద్వారా ఎంట్రీలు పంపాలని నారాయణరావు తెలిపారు.

మహాశివరాత్రి వేడుకలకు కేతకీ ముస్తాబు

- మొగలి వనం.. కేతకీ సంగమం
- శివనామస్మరణతో మారుమోగనున్న ఆలయం
- భక్తుల రాక కోసం భారీ ఏర్పాట్లు
- తరలి రానున్న భక్తజనం..

నవతెలంగాణ-ఝరాసంగం





తెలుగు రాష్ట్రాల్లో సుప్రసిద్ధమైన శైవ క్షేత్రాల్లో ఒక్కటైన, దక్షిణ కాశిగా ప్రసిద్ధి చెందిన శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి దేవాలయంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాలను తిలకించేందుకు తెలుగు రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర, కర్నాటక నుంచి భక్తులు భారీ సంఖ్యలో హాజరు కానున్నారు. అందుకు కలెక్టర్ డాక్టర్. శరత్ జిల్లా అధికారులతో ఇప్పటికే సమీక్ష సమా వేశం నిర్వహించారు. స్వామివారి దర్శనం కోసం భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉందని అందుకు తగు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అందుకు అనుకూలంగా అధికారులు ఏర్పాట్లు చేశారు. ఇక్కడి అమృత గుండంలో స్నానం చేస్తే మంచి జరుగుతుందని భక్తుల ప్రగాఢ నమ్మకం. రాష్ట్ర రాజధాని జాతీయ రహదారి 65 పై జహీరాబాద్ పట్టణం ఉంది. అక్కడి నుంచి 15 కిలోమీటర్ల దూరంలో ఝరాసంగం శ్రీ కేతకీ సంగమేశ్వర దేవాలయం ఉంటుంది. ఆర్టీసీవారు ప్రత్యేక బస్సులను జహీరాబాద్ డిపో నుండి నారాయణఖేడ్ డిపో నుండి నడుపుతున్నారు.

ప్రాచీన స్థల పురాణం..

ఝరాసంగ క్షేత్రంలో శివ లింగాన్ని సాక్షాత్తు బ్రహ్మదేవుడు ప్రతిష్టించినట్లు ఇక్కడి స్థల పురాణాల ద్వారా తెలు స్తోంది. కృత యుగంలో సూర్య వంశానికి చెందిన కుపేంద్ర అనే రాజు చర్మ వ్యాధితో బాధపడుతూ ఉండే వాడు. తన వ్యాధి నివారణకు రాజు చేసిన ప్రయత్నం విఫలమయ్యింది. ఒకానొకప్పుడు రాజు ఈ ప్రాంతానికి వచ్చినపుడు ఇక్కడున్న కేతకీ వనంలో ఉన్న నీటి గుండంలో స్నానం చేశాడు. అప్పుడే అతనికి పూర్తిగా స్వస్థత చేకూరిందట. అదే రోజు రాత్రి రాజుకి సంగమేశ్వర స్వామి కలలో కనిపించి తానక్కడ ఉన్నానని, దానిని వెలికి తీసి ఆలయాన్ని నిర్మించాలని ఆదేశించాడట. పరమేశ్వరుని ఆదేశం మేరకు రాజు స్వామికి ఆలయాన్ని కట్టించాడట. అక్కడున్న నీటి గుండాన్ని పుష్కరిణిగా మార్చి దానికి అష్ట తీర్థమని, అమృత గుండంగా పేరు పెట్టినట్లు ఇక్కడి ఆదారాల ద్వారా అవగతమవుతోంది. గర్భాలయంలోకి చేరుకున్న భక్తులు శ్రీ కేతకీ సంగమేశ్వర స్వామి వారి దివ్య మంగళలింగ రూపాన్ని దర్శించి ఆధ్యాత్మికానందానికి లోనవుతారు.

మంజీర నదీతీరంలో వెలసిన ఈ స్వామిని సంగమేశ్వర స్వామి అని పిలుస్తారు. కేతకీ సంగమేశ్వర స్వామిగా పూజలందుకుంటున్న ఈ స్వామిని మొదట బ్రహ్మదేవుడు కేతకీ పుష్పాలతో.. కేతకి అంటే మొగలి పువ్వులతో పూజించాడట. అందుకనే ఈ స్వామిని కేతకీ సంగమేశ్వర స్వామి అని కొలుస్తున్నారని శిలాశాసనాల ద్వారా తెలుస్తోంది.

ప్రచారంలో మరో చరిత్ర..

స్థల పురాణానికి సంబంధించి మరో పురాణ గాధ ఒకటి ప్రచారంలో ఉంది. పూర్వం కేతకీ అనే అప్సరస ఓ ముని శాపంతో కేతకీ మొగలి వనంగా మారిందట. దీంతో శాప విమోచనాన్ని కోరి ఆమె శివుడ్ని గురించి ఘోర తపస్సు చేయగా.. ఆమె భక్తికి మెచ్చిన శివుడు ఇక్కడ బాన లింగ రూపంలో వెలిశాడట. ఆ కారణంగా ఆ స్వామి కేతకీ సంగమేశ్వర స్వామిగా పూజాధికాలు అందుకుంటున్నట్లు తెలుస్తోంది. అలాగే సృష్టి అనంతరం బ్రహ్మదేవుడు.. శివుడిని కేతకీ పుష్పాలతో ఆరాధించాడట. ఆ కారణంగా ఈ స్వామికి కేతకీసంగమేశ్వర స్వామి అనే పేరొచ్చిందంటారు.

ప్రధానాలయానికి వెనుక భాగంలో అమృత కుండం దర్శనమిస్తుంది. ఈ కుండంలో స్నానం చేసే వారి చర్మ రుగ్మతలన్నీ పోతాయని భక్తుల విశ్వాసం. అలాగే కాశీలోని గంగానదిలోని ఓ ఝర ఇక్కడ నీటికుండంలో అంతర్లీనంగా కలుస్తుందంటారు. ఆ కారణంగా ఈ క్షేత్రాన్ని దక్షిణ కాశీ అని కూడా పిలుస్తారు. ఈ ఆలయంలో ఏటా మహాశివరాత్రి ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహస్తారు. వేలాది మంది భక్తులు పాల్గొనే ఈ ఉత్సవ శోభను స్వయంగా చూడాలే కానీ వర్ణింప శక్యం కాదు.

కార్యక్రమ వివరాలు..

శుక్రవారం	: శేష వాహన సేవ
శనివారం	: మహాశివరాత్రి, జలాభిషేకం, అభిషేకం, లింగపూజ అన్న పూజ, సర్వదర్శనం
ఆదివారం	: మహా రుద్రాభిషేకం, నంది వాహన సేవ
సోమవారం	: అగ్నిగుండ ప్రవేశం, సాయంత్రం కేతకి సంగమేశ్వర స్వామివారి కల్యాణోత్సవం, రాత్రి రథోత్సవం,
గురువారం	: లక్ష బిల్వార్చన, అన్నదానం తదితర కార్యక్రమాలు



మున్సిపాల్టీ అభివృద్ధికి ప్రతీ ఒక్కరు కలిసి రావాలి

నవతెలంగాణ-అమీన్‌పూర్

మున్సిపాల్టీ అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ కలిసి రావాలని పురపాలక చైర్మెన్ తుమ్మల పాండురంగారెడ్డి కోరారు. గురువారం అమీన్‌పూర్ పురపాలక సంఘ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన.. మున్సిపల్ కమిషనర్ ఎ.సుజాత ఏర్పాటు చేసిన సాధారణ సమావేశంలో వార్డు సభ్యులు మరియు కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు. పలు అంశాలను తీర్మానించారు.వివిధ అభివృద్ధి పనుల కింద రూ.2.5 కోట్ల ప్రతిపాదనలతో కొత్త పనులు చేపట్టుటకు కౌన్సిల్ ఆమోదం జరిగింది. కౌన్సిల్ సభ్యులు వారి యొక్క వార్డులలో ఉన్న సీసీరోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, కమ్యూనిటీ బిల్డింగులు, విద్యుత్ కు సంబంధించిన పనులను గౌరవ చైర్ పర్సన్ దృష్టికి తీసుకువచ్చి చర్చించారు. వెంటనే అట్టి పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా అమీన్పూర్ మున్సిపాల్టీని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత తనతోపాటుగా గౌరవ కౌన్సిల్ సభ్యులందరికీ ఉన్నందున తమ దృష్టికి వచ్చిన ప్రజా సమ స్యలను వెంటవెంటనే పరిష్కరించుటకు కృషి చేయాలని చైర్మెన్ కోరారు. ఈ సమావేశంలో అధికారులు వెంకట రమణ, వెంకటరామయ్య మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

మరోమారు బీజేపీదే అధికారం

- కేంద్రమంత్రి పర్షోత్తం కడభాయి రూపాల

నవతెలంగాణ-జహీరాబాద్, న్యాల్కల్



రాబోయే ఎన్నికల్లోనూ బీజేపీనే విజయం సాధించి మరోమారు అధికారం చేపడుతుందని కేంద్రమంత్రి పర్షోత్తం కడభాయి రూపాల అన్నారు. బుధవారం రాత్రి జహీరాబాద్ పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో జరిగిన రామచందర్ రాజనర్సింహ పార్టీలో చేరిక సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో ఆదరణ కోల్పోయిందని ఎద్దేవా చేశారు. భారత్ జోడో యాత్రలో ప్రజలను ఐక్యమత్యం చేయలేకపోయారని విమర్శించారు. మోడీ ప్రభుత్వం సబ్ కా సాత్, సబ్ కా వికాస్ అన్న నినాదంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంతో.. కాంగ్రెస్ పార్టీలో ఉన్న అతిరథ మహారథులు కూడా బీజేపీలో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు నరేందర్ రెడ్డి, జగన్నాథ్ రెడ్డి, జయమ్మ సుగుణమ్మ, రామకృష్ణ, సుధీర్, శ్రీనివాస్ గౌడ్, సుదీర్, జనార్దన్ రెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

దళితుడి ఇంట్లో అల్పాహారం..

న్యాలకల్ మండలంలోని గంగ్వార్ గ్రామానికి చెందిన బీజేపీ మండల నాయకుడు మల్లేష్ ఇంటికి గురువారం కేంద్రమంత్రి పర్షోత్తం రూపాల వచ్చారు. మల్లేషం కుటుంబ సభ్యులతో కలిసి అల్పాహారం చేశారు. ఇంట్లోని చిన్నారుడిని ఆప్యాయంగా పలకరించి.. కాసేపు మాట్లాడారు.కాగా ఆయన్ను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం గంగ్వార్‌లో బీజేపీ నాయకులతో కలిసి బూత్ కమిటీ ఏర్పాటు చేశారు. గ్రామంలో ఉన్న ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జహీరాబాద్ రూరల్ సీఐ నోముల వెంకటేష్, హద్నూర్ ఎస్సై వినయ్ కుమార్‌లు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. సంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ నరేందర్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి జయ శ్రీ, జిల్లా సహాయ ఇంచా ర్జ్ రామకృష్ణ, సుగుణాకర్ రావు, నాయకులు జనార్దన్ రెడ్డి, పార్టీ మండలాధ్యక్షులు ఏక్‌నాథ్ పాటిల్ పాల్గొన్నారు.



ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ఆమోదించాలి



నవతెలంగాణ-జహీరాబాద్

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధతకు పార్లమెంటులో చట్టం ఆమోదం కోసం మీ వంతు కృషి చేయాలని పర్షోత్తమ్ రూపాల ను అబ్రహాం మాదిగ ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ సంగారెడ్డి జిల్లా కో కన్వీనర్ నేతృత్వంలో కలిసి కేంద్ర మంత్రిని కోరారు. బుధవారం రాత్రి పర్షోత్తమ్ రూపాల జహీరాబాద్ వచ్చిన సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు అబ్రహం మాదిగ ఆధ్వర్యంలో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీజేపీ తొమ్మిదేండ్ల క్రితం 'అధికారంలోకి వస్తే 100 రోజుల్లో వర్గీకరణ చేస్తాం' అనిప్రకటించిందని.. ప్రకటించడంతో పాటు ఎన్నికల మ్యాని ఫెస్టోలో కూడా చేర్చిందని గుర్తు చేశారు. వర్గీకరణను బీజేపీ అనేక సందర్భాల్లో సమర్థిస్తూనే వస్తున్నదని.. అయినప్పటికీ పార్లమెంటులో ఆమోదం పొందే విషయంలో జాప్యం జరుగుతున్నదన్నారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ ఎబిసిడి వర్గీకరణ బిల్లుకు ఆమోదం తెలిపి చిత్తశుద్ధి చాటుకోవాలని కోరారు. తెలంగాణతో పాటు, ఏపిలోని వివిధ నోటిఫికేషన్ విడుదలై రిక్రూట్మెంట్ జరగుతున్న సందర్భంలో తక్షణమే బిల్లుకు ఆమోదం తెలిపి మాదిగ, మాదిగ ఉపకులాలకు న్యాయం చేయాలన్నారు. లేకపోతే మాదిగ, మాదిగ ఉపకులాలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేసారు. జైరాజ్ ఎమ్మెస్పీ నియోజకవర్గం నాయకులు, ఎమ్మార్పీయస్ నాయ కులు ఉల్లాస్, కిట్టు, విజయ్, బబ్లూ, సూర్యకాంత్‌లు పాల్గొన్నారు.

సిర్గాపూర్ జెడ్పీటీసీకి జెడ్పీ చైర్‌పర్సన్, ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-కల్హేర్

సిర్గాపూర్ జెడ్పీటీసీ మల్లగారి రాఘవరెడ్డి మోకాలుకు శస్త్ర చికిత్స చేయించుకుని ఇటీవలే ఆసుపత్రి నుంచి ఇంటికి వచ్చారు. ఈ విషయాన్ని తెల్సుకున్న జెడ్పీ చైర్‌పర్సన్ పట్లోళ్ల మంజుశ్రీ జైపాల్‌రెడ్డి, ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి కద్పల్‌లోని జెడ్పీటీసీ స్వగృహంలో గురువారం ఆయన్ను పరామర్శించారు. ఆరోగ్య స్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త రహీం కుమార్తె వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అటు తర్వాత సిర్గాపూర్ మండలంలోని ముబారక్‌పూర్ (చిన్న) గ్రామానికి చెందిన బాలపట్ల ఎంకన్న కుమారుడి వివాహానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వాసర్ గ్రామానికి చెందిన నర్సరెడ్డి కుమారుడు అంజిరెడ్డి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.47,000 చెక్కును లబ్ధిదారుడి ఇంటికి వెళ్ళి ఎమ్మెల్యే అందజేశారు. ఖేడ్ జెడ్పీటీసీ రాథోడ్ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, ఎంపీపీ జార మైపాల్ రెడ్డి, సర్పంచ్ సంజీవ్‌రెడ్డి, బీఆర్ఎస్ సిర్గా పూర్ మండలాధ్యక్షుడు సంజీవరావుపాటిల్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు హన్మంత్‌రెడ్డి,నాయకులు సురేష్ ఉన్నారు.

సేవా కార్యక్రమాల్లో ముందుండాలి



నవతెలంగాణ-జోగిపేట

సామాజిక సేవా కార్యక్రమాల్లో ఆర్యవైశ్య సంఘం ముందుం డాలని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. గురువారం స్థానిక ఆర్యవైశ్య సంఘంలో నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. వైశ్యులంతా ఐక్యంగా ఉండాలని కోరారు. ప్రభుత్వం కూడా వైశ్యుల అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. జోగిపేట ఆర్య వైశ్య సంఘానికి ఒక చరిత్ర ఉందని, రాష్ట్రంలోని జోగిపేట సంఘా నికి మంచి పేరు తీసుకురావాలన్నారు. జిల్లాలోని అన్ని సంఘాలకు ఆదర్శంగా నిలవాలన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీని ఆయన శాలువా పూల మాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే క్రాంతి కిరణ్‌ను శాలువా పూలమాలతో సన్మానించారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు సత్య ప్రకాష్‌ను పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మానయ్య, మండల అధ్యక్షులు నరోత్తం, స్నేహితులు, మిత్రులు శాలువా పూల మాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బస్వ సత్య ప్రకాష్, జోగిపేట మున్సిపల్ చైర్మన్ గూడెం మల్లయ్య, జోగిపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లికార్జున గుప్తా, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ప్రభు, మాజీ అధ్యక్షులు లక్ష్మణ్, 13,17,వ వార్డు కౌన్సిలర్లు రంగ సురేష్, ఆకుల చిట్టిబాబు, మాజీ ఎంపీపీ రామ గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి ప్రసాద్, బీఆర్ఎస్ పుల్కల్ మండల అధ్యక్షులు విజయ్ కుమార్, సభ్యులు రాములు, రఘు, శంకర్, రాజు, హరి, మురళి, నరేష్ పాల్గొన్నారు.

లిఫ్ట్ పేరుతో దొంగతనాలు

- బాటసారులను ముగ్గులో దింపుతూ సొమ్ము ఎత్తుకెళ్తున్న దంపతుల అరెస్టు
- స్కూటీ, తులం బంగారం గుండ్లతాడు స్వాధీనం

నవతెలంగాణ-పటాన్‌చెరు



లిఫ్ట్ ఇస్తామంటూ నమ్మించి ఓ మహిళపై ఉన్న బంగారాన్ని దోచుకెళ్లిన భార్యాభర్తలను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ వేణుగోపాల్ రెడ్డి, క్రైమ్ సీఐ బిసన్నలు తెలిపారు. గురువారం పటాన్‌చెరు పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో వారు వివరాలను వెల్లడించారు.మండలంలోని రామేశ్వరం బండకు చెందిన చీమల దారి గాలెమ్మ జనవరి 13న సాయంత్రం ఐదు గంటల సమయంలో భచ్చుగూడ చౌరస్తా నుండి రామేశ్వరం బండ వెళుతున్నది. ఈ క్రమంలో గుర్తు తెలియన ఓ మహిళ, వ్యక్తి ఇద్దరు స్కూటీపై వచ్చి.. లిఫ్ట్ పేరుతో గాలెమ్మను బండిపై ఎక్కించుకున్నారు. కొంతదూరం పోయాక మార్గమధ్యలో బండి ఆపి మద్యం తాగించి ఆమె దగ్గర ఉన్న బంగారు పుస్తెల తాడును దొంగిలించుకెళ్లారు. మరుసటి రోజు పటాన్‌చెరు పోలీస్ స్టేషన్లో బాధితురాలు చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా గురువారం ఉదయం నోవాపాన్ చౌరస్తా దగ్గర వాహన తనిఖీలు చేస్తుండగా మహారాజపేట్ గ్రామం, శంకర్‌పల్లి మండలానికి చెందిన లంబోది మంజుల, పొడుగు కృష్ణ దంపతులిద్దరినీ అదుపులోకి తీసుకొని విచారించగా దొంగతనం చేసినట్టు అంగీకరించారు. వారి వద్ద నుంచి ఒక స్కూటీ, తులం బంగారం గుండ్ల తాడును స్వాధీనం నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. నింది తు డిపై 2019లో పటాన్‌చెరు పోలీస్ స్టేషన్‌లో డబుల్ మర్డర్ కేసు, సంగారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్‌లో మర్డర్ కేసు, వికారాబాద్ జిల్లా లో ఒక మర్డర్ కేసులో ఉన్నట్లు తెలి సింది. ఇదే కాక 2019లో అతని పైన సంగారెడ్డి టౌన్ పోలీసులు పిడి ఆక్ట్ కూడా నమోదు చేసి ఒక సంవత్సరం పాటు జైలుకి పంపినట్టు తెలిసిందన్నారు. నిందితులను చాక చక్యంగా అరెస్ట్ చేసిన సీఐ వేణుగోపాల్ రెడ్డి,క్రైమ్ సీఐ బీసన్న, క్రైమ్ పార్టీ ఎస్‌ఐలు పవన్ కుమార్, దుర్గయ్య క్రైమ్ పార్టీ సిబ్బంది షాకీర్, సతీష్, ఉమాలను డీఎస్పీ భీమ్‌రెడ్డి అభినందించారు.

ఎమ్మెల్యే ఆధ్వర్యంలో సామూహిక వివాహాలు

- మే 7న జీఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో పెండ్లిళ్లు

నవతెలంగాణ-పటాన్‌చెరు



పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలో మే 17న సామూహిక వివాహాలు జరిపించేందుకు నిర్ణయించినట్లు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం పటాన్‌చెరు పట్టణంలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సామూహిక వివాహాల వివరా లను ఎమ్మెల్యే వెల్లడించారు. పటాన్‌చెరు నియోజకవర్గ అభివృద్ధిలో ప్రభుత్వంతోపాటు ప్రజల కు సేవలు అందించడంలో భాగంగా జీవీఆర్ ఎంటర్ప్రైజెస్ సౌజన్యంతో చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా సామూహిక వివాహ కార్యక్రమాలు నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ప్రజా ప్రతినిధులు, పుర పెద్దలు, వేద బ్రాహ్మణులతో చర్చించిన అనంతరం మే 7వ తేదీ, ఆదివారం పటాన్‌చెరు పట్టణంలోని జీఎంఆర్ ఫంక్షన్ హాల్ లో సంప్రదాయబద్ధంగా సామూహిక వివాహాలు జరిపేందుకు నిర్ణయించామన్నారు. మొదటగా హిందువుల సామూహిక వివాహాలు జరిపించిన అనంతరం, ముస్లిం, క్రిస్టియన్ల మత పెద్దలతో చర్చించి వారికి సంబంధించిన సామూహిక వివాహాల తేదీని ప్రకటిస్తామన్నారు. దీనికోసం అర్హులైన హిందువుల జంటలు తమ తమ మండలాల పరిధిలోని ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో పేర్లను నమోదు చేసుకుని రసీదులు పొందాలని సూచించారు. సామూహిక వివాహాల్లో వివాహం చేసుకున్న జంటలకు ప్రభుత్వం తరపున కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకాలు వర్తింప చేస్తామన్నారు. గతంలో తాను ఎంపీపీగా పని చేసినప్పుడు 20 జంటలకు సామూహిక వివాహాలు జరిపించినట్టు గుర్తు చేశారు. మానవ సేవయే మాధవసేవ అన్న నానుడికి అనుగుణంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఫ్లెక్సీలు చింపి వేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-పటాన్‌చెరు

శివరాత్రి పండుగ ఉత్సవాలు నిర్వహించక ముందే ఫ్లెక్సీలు చింపడం దారుణమని.. ఫ్లెక్సీలు చింపిన వారిపై చర్యలు తీసుకోవాలని ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు వెంకటేష్ పటాన్ చెరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహాశివరాత్రి మహెూత్సవం పురస్కరించుకుని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న శివోత్సవం కార్యక్రమంలో భాగంగా నిర్వహించే జాగరణ మహెూత్సవానికి సంబందించిన ఫ్లెక్సీలు పోచారం వేబ్రిడ్జి, ముత్తంగి వద్ద గుర్తు తెలియని వ్యక్తులు చింపి వేశారన్నారు. దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు కోరారు. చాప్ప రమేష్, సతీష్, సీహెచ్ అనిల్, రాజు, కృష్ణ, నాగేంద్ర, ముత్తు, భీమా, అనిల్, మనోహర్, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
శుక్రవారం 17 ఫిబ్రవరి 2023

















ప్రగతే ధ్యేయం

నేడు అపర భగీరథుడు సీఎం కేసీఆర్ 69వ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి



ప్రజలే బలంగా స్వరాష్ట్ర సాధన కోసం ప్రాణాలకు తెగించి పోరాడిన ప్రజా ఉద్యమ నాయకులు, తెలంగాణ ప్రగతే ధ్యేయంగా అపర భగీరథుడిలా ప్రగతి పథంలో రాష్ట్రాన్ని నడుపుతున్న జన హృదయ నేత ముఖ్యమంత్రి కల్వ కుంట్ల చంద్రశేఖర్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు. సుదీర్ఘ రాజకీయ ప్ర స్థానం కల్గిన కేసీఆర్ టీఆర్ఎస్ పార్టీని బీఆర్ఎస్‌గా మార్పు చేసి భారత దేశ రాజకీయాల్లోకి అడుగుపెట్టి శుభవేళ జరుగుతున్న కేసీఆర్ పుట్టిన రోజు వేడుకల్ని రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ శ్రేణు లు, నాయకులు, అభిమానులు ఘనం గా జరుపుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో 14 ఏళ్లపాటు అహిం సా పద్ధతిలో సకల జనుల్ని ఏకం చేసి పోరాడారు. ఉద్యమ కాలంలో అనేక ఒడిదొడుకుల్ని ఎదుర్కొని జాతీయ స్థాయిలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం మద్దతును కూడగట్టారు. ప్రజా ఉద్యమం ద్వారా రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ ప్రత్యేక రాష్ట్రం అభివృద్ధి కోసం పట్టువదలని విక్రమార్కుడిలా కృషి చేస్తున్నారు. నీరు, నిధులు, నియామకాలనే నినాదాలతో రాష్ట్ర ఉద్యమాన్ని ఉధృతలూగించిన కేసీఆర్ రాష్ట్రం సిద్ధించాక నినాదాలను నిజాలు చేసి చూపించారు. కాళేశ్వరం లాంటి అద్భుత ప్రాజెక్టును పూర్తి చేసి చరిత్ర సృష్టించారు. కరువు పీడిత ప్రాంతాలకు సాగునీరు అందించే పథకాల్ని పూర్తి చేసి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేశారు. ఎనిమిదేళ్ల పాలనలో లక్షలాది ఉద్యోగాల్ని భర్తీ చేశారు. అనతికాలంలో తెలంగాణాను దేశంలో అగ్రగామి రాష్ట్రంగా అభివృద్ధిలోకి తీసుకొచ్చారు. అన్ని తరగతుల ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాల్ని అమలు చేస్తున్నారు. ఆసరా పింఛన్ల ద్వారా వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, చేతివృత్తిదారులు, బీడీ కార్మికులకు చేయూతనిస్తున్నారు. వ్యవసాయాన్ని పండగ చేసేందుకు ఉచిత విద్యుత్, రైతు బంధు ఇచ్చారు. వంద శాతం ధాన్యం కొనుగోలు చేసి రైతులకు బాసటగా నిలిచారు. వైద్య ఆరోగ్య రంగానికి పెద్దపీట వేశారు.


























మండల కాంప్లెక్స్ భూసేకరణ పూర్తి

రైతులకు చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

నూతనంగా ఏర్పడిన మనోహరాబాద్ మండలానికి మండల కాంప్లెక్స్ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఐదు కోట్ల రూపాయలను మంజూరు చేసింది. కాగా రైతుల నుంచి భూసేకరణ ఆలస్యమవడంతో నిర్మాణం పనులు ఆలస్యమయ్యాయి. కాగా ప్రభుత్వం నుంచి భూసేకరణ కోసం నిధులు మంజూరు కావడంతో మండల తహశీల్దార్ భూసేకరణ పనులను చేపట్టారు. అందులో బాగంగా మండల కాంప్లెక్స్‌లో భూములు కోల్పోతున్న నలుగురు రైతులకు మంజూరైన రూ.62,42,750ల చెక్కులను గురువారం తహశీల్దార్ కార్యాలయంలో రైతులకు అందజేశారు. మండల కాంప్లెక్స్ నిర్మాణానికి ప్రభుత్వం ఇప్పటికే రూ. 5 కోట్ల రూపాయలను మంజూరు చేయగా నిధులు ఉన్నాయని, భూసేకరణ పూర్తి కావడంతో త్వరలోనే భవన నిర్మాణం చేపట్టనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ శ్రీకాంత్, రైతులు పాల్గొన్నారు.

వర్షం బాధితులకు నష్ట పరిహారం



నవతెలంగాణ-మెదక్ టౌన్

వర్షాల కారణంగా మెదక్ మండలంలో నష్టపోయిన బాధితులకు ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి నష్టపరిహారాన్ని అందజేశారు. పాక్షికంగా ఇల్లు కూలిపోయిన 34 మంది లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఒక్కొక్కరికి రూ.3200/- చొప్పున మొత్తం రూ.1,0,8,800/- గురువారం నాడు మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి అందజేశారు. హవేళిఘనపూర్ మండలానికి సంబంధించిన 7 కల్యాణ లక్ష్మి చెక్కులను కూడా లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు ఎం.లావణ్య రెడ్డి, మెదక్ ఆత్మ కమిటీ చైర్మన్ అంజగౌడ్, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, హవేళిఘనాపూర్ మండలం పార్టీ అధ్యక్షులు సిహెచ్.శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్ నవీన్ కుమార్, మెదక్ నాయబ్ తహసీల్దార్ శ్రీలత, సర్పంచ్ చెన్నాగౌడ్, వెంకటేశం, ఎంపీటీసీ ప్రభాకర్, నాయకులు రాగి. అశోక్, లింగారెడ్డి, కిష్ట గౌడ్, సాయిరాం, జుబేర్, సాంబశివ రావు, రాజు, బాలయ్య, వెంకట్రావు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-చిన్నశంకరంపేట

మండలంలోని చందంపేట గ్రామంలో గురువారం కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించగా, మెదక్ జిల్లా పాలనాధికారి రాజర్షిషా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా కంటి పరీక్షలు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. గ్రామంలో 8 రోజులపాటు కంటి వెలుగు కార్యక్రమంలో కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మంత్రి హరీశ్‌రావు ఆదేశాల మేరకు కంటి వెలుగు ద్వారా కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మెదక్ జిల్లాలో రూ.4.70 లక్షల మందికి కంటి పరీక్షలు నిర్వహించే విధంగా లక్ష్యాన్ని పెట్టుకున్నామన్నారు. జిల్లాలో మొత్తం 40 టీంలతో వంద రోజుల ప్రణాళికతో



కంటి పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ప్రతిరోజు ఒక్కొక్క టీంలో 140 మందికి కంటి పరీక్షలు నిర్వహించాలని లక్ష్యం పెట్టుకోగా, ప్రతి రోజు 150 మంది పైచిలుకు పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. దృష్టిలోపం ఉన్న వారికి కంటి అద్దాలు వెంటనే అందించడం జరుగుతుందని తెలిపారు. కంటి సమస్య తీవ్రంగా ఉన్న వారికి 15 రోజుల లోపు కంటి అద్దాలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీలత స్వామి రాజ్, పిఆర్డిఇ, ఏఈ విజయకుమార్, మండల వైద్యాధికారి సాయి సింధు, డాక్టర్ ఉదయ్, కంటి వెలుగు ప్రోగ్రాం ఆఫీసర్ నవీన్, హెల్త్ సూపర్వైజర్ శ్రీనివాస్, డీసీఎంఎస్ మాజీ డైరెక్టర్ గోష్పల్ రెడ్డి, ఏఎన్ఎంలు రాజలక్ష్మి, ప్రియాంక, లక్ష్మి, నాగరాజు, శిరీష, తదితరులు పాల్గొన్నారు.

విష్ణు ఫార్మసీ కళాశాలకు నాక్ ఏ ప్లస్ గ్రేడ్



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్‌లోని విష్ణు ఫార్మసీ కళాశాలకు నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్ జాతీయ సంస్థ ఏ ప్లస్ గ్రేడ్‌ను ఇవ్వడం జరిగింది. తెలంగాణలోని విద్యాసంస్థలో రెండవ సైకిల్లో ఏ గ్రేడ్ సాధించిన మొట్టమొదటి కళాశాలగా వైపర్ కళాశాలకు అవకాశం దక్కింది. ఈ సందర్భంగా విష్ణు విద్యా సంస్థల చైర్మన్ కేవీ విష్ణు రాజు మాట్లాడుతూ ఫార్మసీ కళాశాలలో ఆధునిక సదుపాయాలు ఉన్నాయన్నారు. వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలన్నారు. అంతేకాక ఏదైనా కొత్త ఆలోచనలతో ముందుకు వచ్చిన వారికి యాజమాన్యం ఎల్లప్పుడూ సహకరిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైపర్ కళాశాల ప్రిన్సిపాల్ రమేష్, అధ్యాపకులను చైర్మన్ కే విష్ణు రాజు అభినందించారు.

సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన కౌన్సిలర్



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని 16వ వార్డులో కౌన్సిలర్ కొడిప్యాక నారాయణగుప్త సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ నారాయణగుప్త మాట్లాడుతూ వార్డులోని రోడ్డు నుంచి కింది వాడకట్టు వరకు సుమారు రెండు కిలో మీటర్ల మేర సీసీ రోడ్డు పనులను చేపట్టనున్నట్టు తెలిపారు. వార్డులో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని, వెంటనే పరిష్కరించనున్నట్టు తెలిపారు. ప్రజల సహకారంతో వార్డును అన్ని విధాల అభివృద్ధి చేసుకుందామని వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతను అందరూ పాటించి సహకరించాలని సూచించారు. అలాగే ఎక్కడ కూడ మురుగు నీరు కనిపించకుండా అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులను కూడా త్వరలోనే ప్రారంభించి వార్డు ఆదర్శంగా తీర్చిదిద్దనున్నట్టు కౌన్సిలర్ కొడిప్యాక నారాయణగుప్త పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు పార్టీ అధ్యక్షులు బుక్క విజయ్‌కుమార్, నీల ప్రవీణ్‌గుప్త, ప్రభాకర్‌గుప్త, అహ్మద్ పాల్గొన్నారు.

జాతరకు వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు

- మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి



నవతెలంగాణ-పాపన్నపేట

తెలంగాణలోనే అత్యంత ప్రాశస్త్యం పొందిన ప్రముఖ పుణ్యక్షేత్రం ఏడుపాయల్లో మహా శివరాత్రి జాతర మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా జరుగుతుందని మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి గురువారం తెలిపారు. మహా శివరాత్రి రోజు మంత్రి హరీశ్‌రావు ప్రభుత్వం తరఫున అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి మహా జాతరను ప్రారంభిస్తారని తెలిపారు. అత్యంత వైభవోపేతంగా జరిగే మహాశివరాత్రి జాతరకు రాష్ట్రంతో పాటు పక్క రాష్ట్రాల నుంచి కూడా లక్షలాది మంది భక్తులు తరలి వస్తారన్నారు. భక్తుల సౌకర్యార్థం ప్రభుత్వం రూ. 2 కోట్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి తెలిపారు. ఇప్పటికే భక్తుల సౌకర్యార్థం కోసం షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టామని తెలిపారు. భక్తుల వసతి కోసం కమ్యూనిటీ హాల్ కూడా నిర్మించడం జరుగుతుందన్నారు. మహాశివరాత్రి జాతరకు వచ్చే భక్తుల కోసం సింగూర్ నుంచి నీటిని విడుదల చేయడం జరిగిందని తెలిపారు. మహాశివరాత్రి రోజు ఉపవాస దీక్షలు, రెండో రోజు శకట బ్రహ్మోత్సవం, మూడో రోజు రథోత్సవ కార్యక్రమాలతో ఈ జాతర ముగుస్తుందని తెలిపారు. 2014 కంటే ముందు ఏడుపాయల సంవత్సర ఆదాయం కోటిన్నర ఉంటే ప్రస్తుతం ఏడుపాయల సంవత్సరాల ఆలయం ఎనిమిది కోట్లకు పెరిగిందన్నారు. మహాశివరాత్రి జాతరకు వచ్చే భక్తులు అమ్మవారి దర్శనం చేసుకొని క్షేమంగా వెళ్లాలని కోరారు.

ఉపాధి హామీ పనులతో ఉపాధి పొందాలి

రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

గ్రామీణ ప్రాంతాల్లోని కూలీలకు పనులను కల్పించి వారికి ఉపాదిని కల్పించాలనే లక్ష్యంతో చేపట్టిన ఉపాదిహామీ పనులను సద్వినియోగం చేసుకుని ఉపాదిని పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందాలని రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షులు, కాళ్ళాకల్ సర్పంచ్ నత్తి మల్లేష్‌ముదిరాజ్ పేర్కొన్నారు. గురువారం కాళ్ళాకల్ గ్రామంలోని గార్ల కుంటలో జాతీయ ఉపాదిహామీ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాదిహామీ పనుల ద్వార గ్రామంలోనే పనులు చేపట్టి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, ఇక్కడి నుంచే రైతులకు పొలాలకు నల్ల మట్టిని సైతం తీసుకెళ్లి పంటపొలాల్లో వేసుకోవాలని దాంతో భూమి సారం పెరుగుతుందని తెలిపారు. గ్రామంలో గత పది సంవత్సరాల క్రితం అనివార్యకారణాల వల్ల పనులు నిలిచిపోయాయని, తమ పాలక వర్గం బాధ్యతలు చేపట్టిన తరువాత మూడు సంవత్సరాలుగా పనులు కొనసాగిస్తున్నామని అన్నారు. గతంలోనే కాళ్లకల్ గ్రామం హాజరు శాతంలో జిల్లాలోనే రెండవ స్థానంలో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపీఓ ఆదినారాయణ, వార్డు సభ్యులు బంటు శ్రీశైలం, రాంచందర్, ఏశం నాగరాజు, నాయకులు పురం సత్యనారాయణ, గానుగు వెంకటేశ్, కార్యదర్శి శంకర్‌గౌడ్, వార్డు సభ్యులు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కారం కాకుండా సమావేశాలు ఎందుకు?

నవతెలంగాణ-టేక్మాల్

సమస్యలు పరిష్కారం కాకుండా కాకుంటే సమావేశాలు ఎందుకని సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు శ్వేతా చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. టేక్మాల్ ఎంపీపీ సర్వసభ్య సమావేశం ఎంపీపీ చింత స్వప్న రవి ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేశారు. సమావేశం ప్రారంభానికి అధికారులు కింది స్థాయి వారిని పంపిస్తే సమస్యలు ఎలా పరిష్కారమవుతాయని ఆమె ప్రశ్నించారు. గత సమావేశంలో విద్యుత్, అంగన్వాడి, విద్యాశాఖ, రోడ్లు భవన నిర్మాణాలు, పంచాయతీరాజ్, ప్రజా వైద్య ఆరోగ్య వంటి శాఖల అధికారులు కిందిస్థాయి వారిని పంపించడంతో సమస్యలు పరిష్కారం కాలేదని ఆమె లేవనెత్తారు. మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదని సక్రమంగా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీల వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని టేక్మాల్ ఎంపీటీసీ నిమ్మవాని ఐసిడిఎ అధికారులను నిలదీశారు. విద్యుత్ శాఖ పనితీరు అస్తవ్యస్తంగా ఉందని, వేలాపాళా లేకుండా కరెంటు కోతలు నిర్వహిస్తున్నారని, ట్రాన్స్ఫార్మర్ సిట్టింగ్ విషయంలో కూడా లంచాలు అడుగుతున్నారని వేల్పుగొండ సర్పంచ్ నారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీలో చేసిన పనులకు కూలీలకు ఇప్పటివరకు రెండు సంవత్సరాలు గడుస్తున్నా డబ్బులు రాలేదని టేక్మాల్ సర్పంచ్ సభ్యులను నిలదీశారు. రెవిన్యూ శాఖలో పోడు భూములు ఎంతవరకు ఉన్నాయో అధికారుల



వద్ద రికార్డులే లేవని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశాన్ని సకాలంలో ప్రారంభించి సమయానికి ముందే అధికారులను పంపిస్తే బాగుంటుందని సమావేశం పూర్తికాకుండానే అధికారులు తమ వంతు అయిపోయినట్లు వెళ్లిపోవడం సమంజసం కాదని జిల్లా కోఆప్షన్ సభ్యులు యూసుఫ్ అన్నారు. అన్ని శాఖలు తప్పిదాలు చేస్తున్నాయని, వాటిని సరిదిద్దుకొని వచ్చే సమావేశానికి పక్కా సమాచారంతో అధికారులు రావాలన్నారు. లేకుంటే శాఖాపరమైన చర్యల కోసం పై అధికారులకు సిఫారసు చేస్తామని హామీ చరించారు. జెడ్పీటీసీ సర్వని సరోజ మల్లేశం, సర్పంచులు గౌతం, గోపాల్, సత్యనారాయణ, శ్రీనివాస్, యాదయ్య, ఎంపీటీసీలు నారాయణరెడ్డి, సురేందర్ రెడ్డి, నిమ్మ వాణి రమేష్, రమాబాయి, ఆ శాఖల అధికారులు పాల్గొన్నారు.

దీప్తి పాఠశాలలో ఇంటర్నల్ మార్క్స్ వెరిఫికేషన్



నవతెలంగాణ-చేగుంట

విద్యార్థులు పదవ తరగతిలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి పాఠశాలలకు మంచి పేరు తీసుకురావాలని ఇంటర్నల్ మార్క్స్ వెరిఫికేషన్ ఆఫీసర్ బాలచంద్రం పేర్కొన్నారు. చేగుంట మండల కేంద్రం దీప్తి విద్యాలయంలో మెదక్ జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ ఆదేశాల మేరకు పదవ తరగతి ఇంటర్నల్ మార్క్స్‌ను వెరిఫికేషన్ ఆఫీసర్ బాలచంద్రం, టీమ్ మెంబర్స్ చల్లా లక్ష్మణ్, బక్కప్ప లు కలిసి గురువారం సీఎంఆర్ కాలనీలో ఉన్న మోడల్ పాఠశాల , దీప్తి విద్యాలయంను సందర్శించి, విద్యార్థుల ఇంటర్నల్ మార్క్స్‌ను వెరిఫికేషన్ చేశారు. వెరిఫికేషన్ టీం ఆఫీసర్ బాలచంద్రం విద్యార్థుల రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్టివినా, అశోక్, సూర్యప్రకాష్, సుభాష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

అంధత్వ నివారణే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే మదన్ రెడ్డి, మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీత రెడ్డి



నవతెలంగాణ-నర్సాపూర్

అంధత్వ నివారణే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే మదన్ రెడ్డి, మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీతా రెడ్డిలు అన్నారు. గురువారం శివంపేట మండల పరిధిలోని ఏదులాపూర్ గ్రామంలో నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ రెడ్డి, మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీత రెడ్డిలు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కంటి వెలుగు శిబిరానికి ప్రజలందరూ వచ్చి కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. అనంతరం గ్రామంలో సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ డీఎస్పీ యాదగిరి రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, మండల కోశాధికారి బండారి గంగాధర్, గ్రామ సర్పంచి కీర్తన హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై గ్రామసభ



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో గ్రామ అభివృద్ధిపై ప్రణాళిక తయారు చేయడం జరిగింది. నస్కల్ గ్రామంలో గురువారం గ్రామ సర్పంచి పంగ కవిత ఆధ్వర్యంలో గ్రామసభ ఏర్పాటు చేశారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికిగాను గ్రామ ప్రణాళికను బడ్జెట్ రూపొందించామని తెలిపారు. గ్రామానికి సంబంధించిన బడ్జెట్ గ్రామపంచాయతీ కార్మికుల జీతాలు శానిటేషన్ వాటర్ సప్లై నిరంతరం పనులు సీసీ రోడ్లు, ఉపాధి హామీ పనుల ప్రణాళికను తయారుచేసి గ్రామ సభలో చదవడం జరిగింది. ఉపాధి పనిలో భాగంగా ఫార్మేషన్ రోడ్లు కాలువలా తవ్వకం డిసిల్టింగ్ చెరువుల పూడికతీత పనులను చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పంగ కవిత రాజు, ఎంపీపీ సిద్ధ రాములు, కార్యదర్శి ప్రేమలత, వార్డు సభ్యులు కొమ్మాట నవీన్, ఎండి హబీబ్, మంగలి నరసింహులు, అంగన్వాడి టీచర్లు మంజుల, పద్మ, గోదావరి, ఆశ వర్కర్ రేఖ, కారోబార్ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ నాయకులు శ్రీనివాస్ గౌడ్, దుబాసి సంజీవ్, యాదవ రెడ్డి, స్వామి, నరేష్ , మహేష్ పాల్గొన్నారు.

ప్రతిభ ఆధారంగానే ఇంటర్నల్ మార్కులు



నవతెలంగాణ-టేక్మాల్

ప్రతిభ ఆధారంగానే పదవ తరగతి ఇంటర్నల్ మార్కులు వేయడం జరుగుతుందని టేక్మాల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ వసంత అన్నారు. గురువారం మండల పరిధిలోని ఎల్లుపేట, బోడుమెట్పల్లి, ఎలకుర్తి, కుసంగి, ధనురా, ఉన్నత పాఠశాలలో చదివిన విద్యార్థుల ప్రతిభను పరిశీలించి ఆయా త్రైమాసిక పరీక్షలలో వచ్చిన మార్కుల ఆధారంగానే ఇంటర్నల్ మార్కులు వేయడం జరుగుతుందన్నారు. మెదక్ జిల్లా విద్యాధికారి ఆదేశానుసారం ఫార్మేటివ్ బుక్స్‌నుమానిటరింగ్ బృందం సభ్యులు వసంత, శివ శంకర (ఫిసిక్స్), సమీర్(హిందీ పండిట్)లు పరిశీలించి తగు సూచనలు చేశారు. ఆయా ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శివకుమార్, గోవర్ధన్, సంజీవయ్య, మల్లేశం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కేసీఆర్ జన్మదినం సందర్భంగా యువతులకు చెస్ క్రీడా పోటీలు



నవతెలంగాణ-మెదక్ టౌన్ : కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని మహిళలు, విద్యార్థులకు స్థానిక వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రంలో జిల్లా స్థాయి చెస్ క్రీడా పోటీలు నిర్వహించినట్లు జిల్లా యువజన, క్రీడల అధికారి నాగరాజ్ తెలిపారు. తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ ఆదేశానుసారం జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలలో 86 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. విజేతలకు జిల్లా విద్యాధికారి రమేష్ బహుమతులు, సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొదటి ఇద్దరు విజేతలకు శుక్రవారం ఎల్బీ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు రాజేందర్, మహిపాల్, సౌందర్య, బసవరాజ్ చెస్ అసోసియేషన్ బాధ్యులు సత్యనారాయణ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్‌తో ఆదుకుంటున్న ముఖ్యమంత్రి



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

ఆపదలో ఉన్న ప్రతి నిరు పేదలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా నిధులను మంజూరు చేసి ఆదు కుంటున్నట్టు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పురం రవిముదిరాజ్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని కాళ్ళాకల్ గ్రామానికి చెందిన దూదేకుల మహబూబాకు మంజూరైన రూ.50 వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెరుగైన వైద్యం కోసం కార్పోరేట్ ఆసుపత్రులకు వెళ్లిన ప్రతి ఒక్కరూ సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి మంత్రి హరీశ్‌రావ్, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిల సహకారం, ప్రోత్సాహంతో నిధులను మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని ఆదుకోవాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ పాలన కొనసాగిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంచ శ్రీరాం, సత్యనారాయణలతో పాటు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

వధువుకు పుస్తె మట్టెలు అందజేత



నవతెలంగాణ-చేగుంట

మండలంలోని చందాయిపేట గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన ఎర్ర రామవ్వ-రాజయ్య కూతురు సుకన్య (మానస) వివాహానికి సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజు పుస్తెమట్టెలు అందజేశారు. వల్లభపూర్ గ్రామంలో గురువారం జరుగుతున్న వివాహ వేడుకల్లో వధువుకు పుస్తె మట్టెలు నేరుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీసొసైటీ అధ్యక్షుడు తౌరియా నాయక్. వార్డుసభ్యులు సీఎం వెంకటేష్, మినుకుబాలమల్లు, పాల్గొన్నారు.

ప్రియుడి ఇంటి ముందు ప్రియురాలి ధర్నా

మనస్థాపనతో పురుగుల మందు తాగిన ప్రియుడు



నవతెలంగాణ-మద్దూరు : ప్రియుడు మోసం చేశాడని ఒక ప్రియురాలు ప్రియుని ఇంటి ముందు ధర్నాకు దిగడంతో మనస్థాపం చెందిన ప్రియుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడిన సంఘటన ధూల్మిట్ట మండలంలోని కూటిగల్ గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం రేబర్తి గ్రామానికి చెందిన ఓ యువతి తన తల్లితండ్రులు మానసిక స్థితి బాగా లేకపోవడంతో దూల్మిట్ట మండలం కూటిగల్ గ్రామంలోని అమ్మమ్మ ఇంటి వద్ద ఉంటూ చదువుకుంటున్నారు. అదే గ్రామానికి చెందిన యువకుడితో గత నాలుగు సంవత్సరాలుగా ప్రేమలో పడింది. తనను పెళ్లి చేసుకోవాలని ఆ యువతి ఆ యువకున్ని నిలదీయడంతో కులాలు వేరని నిరాకరించాడు. దీంతో యువతి గురువారం ఉదయం ప్రియుడి ఇంటి ముందు ధర్నాకు దిగడంతో మనస్థాపానికి గురైన యువకుడు తన వ్యవసాయ బావి వద్దకు వెళ్లి పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. ఈ విషయం గమనించిన కుటుంబ సభ్యులు ప్రాణాపాయ స్థితిలో ఉన్న యువకుడిని జనగామ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ప్రేమికుడు పురుల మందు తాగడంతో ప్రియురాలు ఇంటి ముందు చేస్తున్న ధర్నాను విరమించి ఇంటికి వెళ్లినట్లు గ్రామస్తులు తెలిపారు.

గ్రంథాలయ మరుగుదొడ్లకు మండల నిధులు

నవతెలంగాణ-చేగుంట



రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలతో అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని ఎంపీపీ మసుల శ్రీనివాస్ పేర్కొన్నారు. చేగుంట పట్టణ కేంద్రం రైల్వే స్టేషన్ రోడ్‌లో ఉన్న గ్రంథాలయాన్ని ఆయన గురువారం సందర్శించారు. లైబ్రరీయన్ డి.అర్చనను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రంథాలయంలో మరుగుదొడ్డి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలియజేయగా, స్పందించిన ఎంపీపీ మాసుల శ్రీనివాస్ మండల పరిషత్ నిధుల నుంచి మరుగుదొడ్లకు రూ.లక్ష నిధులు మంజూరు చేస్తున్నట్టు వారు తెలిపారు.

21న ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పదో తరగతి మోడల్ టెస్టు

జయప్రదం చేయాలని కరపత్రం ఆవిష్కరణ

నవతెలంగాణ-ములుగు

పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ములుగు మండల కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 21న మోడల్ టెస్ట్‌ను నిర్వహించనున్నారు. ఈ మేరకు గురువారం సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ కల్పన చేతుల మీదుగా కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలపై అనునిత్యం ఉద్యమిస్తూ ముందుకు వెళుతున్న సంఘం ఎస్ఎఫ్ఐ అని అన్నారు. విద్యార్థుల ప్రతిభ ను గుర్తించడం కోసం ఫిబ్రవరి 21వ తేదీన మండల, జిల్లా స్థాయిలో నిర్వహిస్తుందన్నారు. విద్యార్థులలో ఉన్న భయందోలను పోగొట్టి విద్యార్థులలో ఉన్న ప్రతిభను ప్రోత్సహించడం కోసం ఎస్ఎఫ్ఐ కృషి చేస్తుందన్నారు. ఈ పరీక్షలలో మంచి ప్రతిభను కనబరిచిన వారిలో మండలానికి ముగ్గురుని ఎంపిక చేసి బహుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. విద్యార్థులను చైతన్యం చేస్తూ నిర్వహిస్తున్న పరీక్షను జయప్రదం చేయాలని కోరుతున్నామన్నారు. అదేవిధంగా ప్రముఖులచే నూతన సిలబస్‌తో రూపొందించిన ప్రశ్న పత్రం వంద మార్కులతో అన్ని సబ్జెక్టులలో మల్టిపుల్స్ రూపంలో తయారు చేయడం జరిగిందన్నారు. అలాగే ప్రశ్నాపత్రం తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో ఉంటుందని తెలియజేశారు.



జిల్లా స్థాయి టెస్టులో ప్రతిభ కనబరిచిన పది మందికి ప్రత్యేకంగా బహుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. విద్యార్థులు బంగారు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఎస్ఎఫ్ఐ నిర్వహిస్తున్న టాలెంట్ టెస్టులో అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తాడెం నరేష్ మాట్లాడుతూ నిరంతరం విద్యారంగ సమస్యలపై పోరాటమే కాకుండా విద్యార్థుల కోసం సేవా కార్యక్రమాలు, ప్రతిభ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు .ఈ కార్యక్రమంలో మండల నాయకులు రాజు, సాయి, మణికంఠ పాల్గొన్నారు.

దక్షిణ కాశీ కాళేశ్వర ఆలయానికి శంకుస్థాపన



నవతెలంగాణ-దౌల్తాబాద్

దక్షిణ కాశీ కాళేశ్వర ఆలయానికి శంకుస్థాపన చేసిన చాముండేశ్వరి గురు దత్త ట్రస్ట్ వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ కొడకండ్ల శ్రీరామ శరన్ గురూజీ మండల పరిధిలోని దొమ్మాట గాజులపల్లి గ్రామాల సరిహద్దులో ఆలయానికి శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ శివాలయం పూర్వం 500 సంవత్సరాల క్రితం నిర్మాణం జరిగినట్లు ఆనవాలు ఉన్నాయన్నారు. ఆలయాన్ని పునర్‌నిర్మాణం చేయడం కోసం భక్తుల సహాయ సహకారాలు మెండుగా ఉన్నాయన్నారు. ఈ ఆలయం నిర్మాణం త్వరలోనే పూర్తి చేసి భక్తుల కోర్కెలు తీర్చేందుకు చాముండేశ్వరి గురుదత్త ట్రస్ట్ ఆలయ పనులు వేగవంతం చేయడం జరుగుతుందన్నారు. ఆలయ నిర్మాణం కోసం ఇప్పటికే కొంతమంది దాతలు పరోక్షంగా ఆలయ నిర్మాణానికి ఉపయోగపడుతుందన్నారు. ఆలయ నిర్మాణం గోపురం ధ్వజస్తంభం ఏ విధంగా ఉంటుందన్న విషయాన్ని నమూనాను తయారు చేయడం జరిగిందన్నారు. శివరాత్రి పర్వదిన సందర్భంగా ఫిబ్రవరి 18 మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నూతనంగా పునర్ నిర్మాణం చేసుకుంటున్న ప్రారంభంలో రాజ శ్యామల మహా యాగం, మహా పూర్ణాహుతి, కళ్యాణం తదితర కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు అవవాది శ్రీనివాసు , కొమురె పూజిత వెంకటరెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేసిన సర్పంచ్



నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండలం చందాయిపేట గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో దొబ్బల ఎల్లయ్య మరణించాడు. విషయాన్ని తెలుసుకున్న సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజులు గురువారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ వంతు సహాయంగా నురుగా మృతుడి కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యం, ఆర్థిక సహాయం అందజేశారు.

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో బియ్యం అందజేత

నవతెలంగాణ-సిద్దిపేట

వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ గంప శ్రీనివాస్-వెంకటలక్ష్మిల వివాహ వార్షికోత్సవ సందర్భంగా వారి సహకారంతో లాస్య వివాహానికి బియ్యం అందించడం జరిగిందని వాసవి క్లబ్ రీజియన్ చైర్మన్ పుల్లూరు శివకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాబినెట్ జాయింట్ ట్రెజరర్ పుల్లూరు శశాంక్ , వాసవి క్లబ్స్ అధ్యక్షులు చింత రాజేంద్రప్రసాద్, తొడుపునూరి కృష్ణవేణి, అరవపల్లి హరికిరణ్ , కార్యదర్శి చకిలం రవి, పీఆర్వో అయిత శంకర్, తదితరులు పాల్గొన్నారు.



పాలిటెక్నిక్‌లో చేరితే మంచి భవిష్యత్..



నవతెలంగాణ-హత్నూర

మండలంలోని దౌల్తాబాద్ జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల 10వ విద్యార్థులకు 'భవిష్యత్ కార్యచరణపై' సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపక బృందం పలు సలహాలు, సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల బృందం బి కాశీనాథ్, బి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. పదో తరగతి విద్యార్థులు చదువుపై శ్రద్ధ వహించి 100శాతం ఉత్తీర్ణతతో భవిష్యత్తుకు వెళ్లాలన్నారు. పది తర్వాత పాలిటెక్నిక్‌లో చేరితే మంచి భవిష్యత్తు లభిస్తుందన్నారు. పాలిటెక్నిక్ డిప్లమాలో చేరితే మూడేండ్లలోనే కెరియర్ సెట్ అవుతుందని, అంతేకాకుండా బీటెక్‌లో ద్వితీయ సంవత్సరం డైరెక్ట్‌గా ప్రవేశించే అవకాశం ఉంటుందన్నారు. బీటెక్‌లో ఉండే 80శాతం సబ్జెక్టు డిప్లమాలోనే ఉంటుందన్నారు.

షర్మిల పాదయాత్రలో పాల్గొన్న జోగిపేట నాయకులు



నవతెలంగాణ-జోగిపేట

వైయస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల చేపట్టిన ప్రజాప్రస్థానం పాదయాత్ర గురువారం 3800 కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా.. పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూర్ మండల గ్రామ పరిధిలో వైయస్ షర్మిలకు పాదయాత్రలో ఉమ్మడి మెదక్ జిల్లా సంగారెడ్డి జిల్లా యూత్ కోఆర్డినేటర్ సాయినాథ్ రెడ్డి, యువజన విభాగం కార్యదర్శి రంగల్ల రమేష్‌లు పాల్గొన్నారు. ఆమెతో మాట్లాడి శుభాకాంక్షలు తెలియజేశారు. జహీరాబాద్ నియోజకవర్గ యువజన విభాగం కోఆర్డినేటర్ దత్తారెడ్డి, జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ సతీష్ జిల్లా యువజన నాయకులు నరేష్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.



వివాహ వేడుకల్లో పాల్గొన్న ఆత్మ చైర్మెన్, సర్పంచ్

నవతెలంగాణ-కల్హేర్

మండలంలోని కిష్టాపూర్ గ్రామానికి చెందిన సంగారెడ్డి జిల్లా కో-ఆప్షన్ మెంబర్ మొహమ్మద్ అలీ కుమారుడు డాక్టర్ మొహమ్మద్ రిజ్వానా పెండ్లి నారాయణఖేడ్ పట్టణంలోని రెహమాన్ ఫంక్షన్ హాల్‌లో గురువారం జరిగింది. ఈ వేడుకలో నారాయణఖేడ్ నియోజకవర్గ ఆత్మ చైర్మెన్ రామ్ సింగ్, కృష్టాపూర్ సర్పంచ్ కిష్టారెడ్డి, సొసైటీ వైస్ చైర్మెన్ రామ్‌రెడ్డిలు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీఆర్‌ఓ జే.సాయిలు, మల్లికార్జున్, సొసైటీ డైరెక్టర్ రజాక్, నారాయణ, దేవిసింగ్ తదితరులు పాల్గొన్నారు.



లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మెగాసిటీ సేవా కార్యక్రమాలు

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

పటాన్‌చెరు నియోజకవర్గం బొల్లారం మున్సిపాలిటీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆయమ్మ పద్మమ్మకి లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మెగాసిటీ తరుపున రూ.2000 వేతనాన్ని క్లబ్ అధ్యక్షులు, బొల్లారం మున్సిపల్ వైస్ చైర్మెన్ లయన్ అంతిరెడ్డి అనిల్ కుమార్ రెడ్డి గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బొల్లారం మున్సిపల్ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

వలస కార్మికులపై దాడికి పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

వలస కార్మికులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలనీ, ఇటుక బట్టీ కార్మికులకు రక్షణ కల్పించాలని సీఐటీయూ అధ్యక్ష కార్యదర్శులు బి. మల్లేష్ జి సాయిలు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంగారెడ్డి జిల్లా నిజాంపేట మండలం దర్గా తాండాలో ఓ ఇటుక బట్టీలో పనికోసం వలస వచ్చిన కార్మికులను ఇబ్బందులకు గురిచేసి.. వారి పిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం చేయాలని కోరారు.



పుల్కల్ ఎస్సైని సన్మానించిన ఎంపీటీసీ

నవతెలంగాణ-పుల్కల్

పుల్కల్ నూతన ఎస్సైగా ఇటీవలే బాధ్యతలు చేపట్టిన విజయకుమార్‌ను చౌటకూర్ మండలం కోర్పోల్ ఎంపీటీసీ కళాలి వీర గౌడ్ గురువారం సన్మానించారు. శాలువా పూలమాలలతో ఎస్సైని సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇలాంటి మంచి వ్యక్తి ఇక్కడికి రావడం సంతోష దాయకమన్నారు. రాజకీయాలకు, కులమతాలకతీతంగా అందరికీ సమన్యాయం జరిగేలా చూడాలన్నారు. మాజీ ఎంపీటీసీ చల్లా ప్రభాకర్, నాయకులు కోటే సాగర్, బేగరి మోహన్, వార్డు సభ్యులు సంతు పోచయ్య, భాను ప్రసాద్ పాల్గొన్నారు.



బొంతపల్లి మల్లన్న దేవాలయానికి రూ.20వేల విరాళం

నవతెలంగాణ-జిన్నారం

గుమ్మడిదల మండల పరిధిలోని బొంతపల్లి మల్లన్న స్వామి జాతర ఉత్సవాలకు రూ.20వేల రూపాయల విరాళాన్ని బీజేపీ పటాన్చెరువు నియోజకవర్గ నాయకులు ఎడ్ల రమేష్ గురువారం అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, రమేష్ బృందం పాల్గొన్నారు.



కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-న్యాల్‌కల్

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చీకుర్తి సర్పంచ్ సరోజిని భూమారెడ్డి అన్నారు. గురువారం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి ఆమె మాట్లాడారు. కంటి చూపు లేక అవస్థలు పడుతున్న గ్రామీణ ప్రజల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని తీసుకువచ్చిందన్నారు. న్యాల్‌కల్ ఆసుపత్రి వైద్యులు శ్వేతప్రియ, మొగులయ్య, పంచాయతీ సెక్రెటరీ మల్లికార్జున్, గ్రామ నాయకులు అడవి రెడ్డి, రామకృష్ణారెడ్డి, గోపాల్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ రవి, గ్రామ ప్రజలు ఉన్నారు.

జాతర ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలి



నవతెలంగాణ-వట్‌పల్లి

మండల కేంద్రమైన వట్‌పల్లిలో ఈనెల 19 నుంచి ప్రారంభం కానున్న వెంకట కాజా దర్గా జాతర ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తిచేసి.. జాతరను విజయవంతం చేయాలని ఆందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ అధికారులను ఆదేశించారు. గురువారం వెంకట కాజా ఆశ్రమంలో ట్రస్టు ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రధానంగా ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను పూర్తి చేసి.. తమ తమ శాఖలకు సంబంధించిన సహాయ సహకారాలను ఆశ్రమానికి అందజేస్తూ కృషి చేయాలన్నారు. విద్యుత్ అధికారులు, మిషన్ భగీరథ అధికారులు, పారిశుధ్య నిర్వహణకు గ్రామపంచాయతీ అధికారులు అలర్ట్‌గా ఉండాలన్నారు. శాంతి భద్రతాలు పరిరక్షణకు పోలీసు అధికారులు బందోబస్తును నియమించడం జరుగుతుందన్నారు. దూరప్రాంతాల నుంచి భక్తులను చేరవేయడానికి ఆర్టీసీ అధికారులు నారాయణఖేడ్, సంగారెడ్డి డిపోకు చెందిన బస్సులను నడపుతున్నట్టు తెలిపారు. ముఖ్యంగా తాగునీటి సమస్య, విద్యుత్ కోతలు ఉండకుండా సంబంధిత అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసి జాతరను విజయవంతం చేయాలన్నారు. అంతకు ముందు వెంకట కాజా దర్గాలోని సమాధి వద్ద మొక్కులు తీర్చుకున్నారు. తహసీల్దార్ రాధాబాయి, వరం చైర్మెన్ వీరారెడ్డి, ట్రస్టు నిర్వాహకులు రాములు చిస్తీ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హయాంలోనే తాండాలభివృద్ధి

నవతెలంగాణ-కంగ్టి

ఖేడ్ నియోజకవర్గంలోని తాండాలు బీఆరఎస్ హయాంలోనే అభివృద్ధి చెందాయని స్థానిక ఎమ్మెల్యే ఏ.భూపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని ముకుంద్ నాయక్ తాండాలో భవాని సేవాలాల్ మహారాజ్ మందిరంలో భోగ్ భండార్ కార్యక్రమంలో గురువారం ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం తాండాలో రూ.20 లక్షల ఎస్‌డీఎఫ్ నిధులతో నిర్మిస్తున్న సీసీరోడ్డు పనులను ప్రారంభించి మాట్లాడారు. ప్రతీ తాండాకు రోడ్డు, వీధుల్లో సీసీరోడ్లు, మురుగు కాలువలను కేసీఆర్ నాయకత్వంలో తమ ప్రభుత్వమే నిర్మిం చిందన్నారు. గత ప్రభుత్వాలు తాండాలకు చేసిందేమీ లేదన్నారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని ఓర్వలేక అనేక రకాలుగా ప్రజలను మభ్యపెట్టి తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి దేశానికే ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఇంకా ఏమైనా సమస్యలు మిగిలి ఉంటే త్వరలోనె పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎంపీపి సంగీత వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ఏస్గి గంగారాం, ఎంపీటీసీలు సాయిలు, ఇందుమతి మారుతి, నాయకులు కృష్ణముదిరాజ్, సాయాగౌడ్, రాజుపాటిల్, బళణి, దేవిసింగ్, ఎంపీడీఓ, ముజఫరోద్దిన్, ఎంపీఓ ఇబ్రాహిం, ఆర్ఐ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు రోబోటిక్స్ విద్యలో ఆసక్తి పెంచుకోవాలి

జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ సతీష్ కుమార్

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

విద్యార్థులు రోబోటిక్స్ విద్యలో ఆసక్తి పెంచుకోవాలని జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ సతీష్ అన్నారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్లో గురువారం రోబోటిక్స్ బోధన అంశాలపై ఇంజనీర్ కిషోర్ గుప్తా ఆధ్వర్యంలో15,16 తేదీలలో పోటీలు నిర్వహించారు. ఈ పోటల్లో మొత్తం 10 జట్లు పాల్గొన్నాయి. అత్యద్భుత ప్రదర్శన చేసిన మూడు జట్లను ఎంపిక చేశారు. ఎంపికైన విద్యార్థులు ఏప్రిల్ మాసంలో ఐఐటి హైదరాబాద్ క్యాంపస్‌లో రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని పాఠశాల డైరెక్టర్ సతీష్ కుమార్ అన్నారు. నేటి యువత రోబోటిక్స్ కెరీర్‌పై ఆసక్తి చూపుతోందన్నారు. కమాండ్ కంట్రోల్‌తో పనిచేసే ఈ రోబోటిక్స్ యంత్రాలు అన్ని రంగాలకు విస్తరిస్తుండమే అందుకు కారణం అని అన్నారు. పారిశ్రామిక రంగం, డిజైనింగ్,నిర్మాణం, ఆటోమొబైల్, అగ్రికల్చర్, అంతరిక్ష ప్రయోగాలుసహా అనేక రంగాల్లో రోబోటిక్స్ ప్రమేయం పెరుగుతోందన్నారు. బాంబులు, విస్ఫోటనాలు, మైనింగ్ కార్యకలాపాలు ఊపందుకున్న క్రమంలో.. 21వ శతాబ్దం ఆగమ నంతో రోబోల పాత్ర కీలకంగా మారిం దన్నారు. రానున్న రోజుల్లో రోబోలు మరింతగా మానవ దైనందిన జీవితంలో విడదీయరాని భాగం అవుతాయని సతీష్ కుమార్ వివరించారు. విద్యార్థులు రోబోటిక్స్ అంశాలపై మెలకువలను తెలుసుకొని జీవిత లక్ష్యంగా మార్చుకోవాలన్నారు.



మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం



నవతెలంగాణ-జహీరాబాద్

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని టీపీసీసీ నాయకులు వై.నరోత్తం అన్నారు. జహీరాబాద్ పట్టణం బాగారెడ్డిపల్లిలో గురువారం మెదడిస్ట్ చర్చి బాగారెడ్డిపల్లి యూత్ నిర్వహించిన ఫుట్‌బాల్ టోర్నమెంట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ టోర్నమెంట్ క్రిస్టియన్ యూత్ టీంకుల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మ్యాచ్ విన్నర్‌గా క్రిస్టియన్ కాలనీ గ్రూప్, రన్నర్‌గా అల్లిపూర్ గ్రూప్ నిలిచారు. ఈ సందర్భంగా వై.నరోత్తం మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో అవసరమని.. క్రీడాకారులు తమలో ఉన్న నైపుణ్యాలను మరింతగా పెంచుకొంటూ పైస్థాయిలో రాణించాలన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని రెండింటిని సమానంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. నిర్వాహకులను, క్రీడాకారులను అభినందించారు. మహ్మద్ యూసుఫ్, నర్సింలు , సుమిత్రా రాజ్, పాస్టర్ వర ప్రసాద్, జయరాజ్, శ్రీనివాస్, పెంటన్న రాజు, కవి రాజ్, సునీల్, నిర్వాహకులు టీంకుల్ క్రిస్టియన్ యూత్ పాల్గొన్నారు.

చింతా ప్రభాకర్ ఆరోగ్యం బాగుండాలని ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-సంగారెడ్డి

రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మెన్, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండాలని సంగారెడ్డి మండల బీఆర్ఎస్ నాయకులు ఆస్దబల్ ఎఫ్ఆర్ఎస్‌లో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్టీ మండలాధ్యక్షులు చక్రపాణి ఆధ్వర్యంలో 101 కొబ్బరి కాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న చింతా ప్రభాకర్ ఆయురారోగ్యాలతో ఉండాలని రేణుక ఎల్లమ్మ తల్లిని వేడుకున్నట్టు తెలిపారు. డీసీసీబీ వైస్ చైర్మెన్ పట్నం మాణిక్యం మాట్లాడుతూ.. చింతా ప్రభాకర్ ఆరోగ్యం కుదుట పడి ప్రజా జీవితంలో నిరంతరం కార్యక్రమాలు చేసే విధంగా అమ్మవారు నిండు ఆశీస్సులు ఇవ్వాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి మండల మాజీ జెడ్పీటీసీ మనోహర్ గౌడ్, ఎంపీటీసీ, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, సర్పంచులు, మాజీ సర్పంచులు, ఉప సర్పంచ్‌లు, పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

శ్రీకాకుళానికి చెందిన ఈశ్వరమ్మ గత 30 ఏండ్లుగా బొల్లారం మున్సిపల్ ప్రాంతంలోని వెంకటరెడ్డి నగర్ కాలనీలో నివాసముంటున్నది. ఆమె కుమారుడు సోమేశ్వరరావు ఈనెల 9న అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీజేపీ నాయకుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి.. బాధిత కుటుంబ సభ్యులను అప్పుడే పరావర్శించి.. రూ.5000 ఆర్థిక సాయం చేశారు. ఒంటరైన తల్లి, ఆమె కుమార్తెలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని తెల్సుకొని.. గురువారం మరోమారు రూ.5వేలు వెచ్చించి నిత్యావసర వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆ తల్లికి ఫించను వచ్చేవరకూ ప్రతి నెలా నిత్యావసర వస్తువులు అందజేస్తానని భరోసానిచ్చారు.

ఆటో డ్రైవర్లకు, పంచాయతీ కార్మికులకు హెల్త్ కార్డుల పంపిణీ

nవతెలంగాణ-హత్నూర



రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని సునీతమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులకు, ఆటో డ్రైవర్లకు హెూమ్ న్యూరో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో హెల్త్ కార్డుల పంపిణీ చేయనున్నట్టు సునీతమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ జిల్లా అధ్యక్షులు బివి శివశంకరరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చాలీచాలని వేతనాలతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న పంచాయతీ కార్మికులు ఆటో డ్రైవర్లకు ఆరోగ్య దృష్ట్యా.. శుక్రవారం బిఎన్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌లో మహిళా కమిషన్ చైర్మెన్ సునీత లక్ష్మారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మదన్ రెడ్డి చేతుల మీదుగా హెల్త్ కార్డుల పంపిణీ చేస్తారన్నారు. ఈ కార్యక్రమానికి అసంఘ టితరంగా కార్మిక బోర్డు చైర్మెన్ దేవేందర్ రెడ్డి, బీఆర్ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు యాదవ్, ప్రధాన కార్యదర్శి నారాయణ, తదితరులు పాల్గొంటారన్నారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

హస్తం పార్టీలో లుకలుకలు?

- **ఝరాసంగం మండలానికి చెందిన ఓ బడా నేత బీఆర్ఎస్ గూటికి చేరుతారని గుసగుసలు**
- **ఉలుకు పలుకు లేని పీసీసీ కార్యక్రమాలు**

నవతెలంగాణ-ఝరాసంగం

సాధారణ ఎన్నికలు సమీపిస్తున్న వేళ మండలంలో హస్తం పార్టీలో ఓ బడా నేత పార్టీ మారుతున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. మండల కేంద్రంలో హస్తం పార్టీకి మంచి క్యాడర్ ఉన్నప్పటికీ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి ముందుకు తీసుకుపోయే నాయకత్వం లోపించినట్లు స్పష్టంగా తెలుస్తోంది. మొన్నటికి మొన్న హస్తం పార్టీ హత్ సే హత్ జొడో కార్యక్రమానికి పిలుపునిచ్చి నప్పటికీ పార్టీ నాయకత్వం దాన్ని జనాల్లోకి తీసుకుపోవడంలో విఫలమవుతున్నారని ప్రజల్లో చర్చ కొనసాగుతోంది. నియోజకవర్గానికి ఇంచార్జ్‌గా ఉన్న మాజీ మంత్రి ఈ విషయమై స్పందించకపోవడంతో ప్రజల్లో జరుగుతున్న చర్చకు బలాన్ని చేకూరుస్తోంది. మండల కేంద్రం నుండి జిల్లా నాయకులుగా పనిచేసిన అనుభవం ఉన్న నేతలే పార్టీ మారడంపై చర్చ కొనసాగుతోంది. కొన్ని సంవత్సరాలుగా మండల కేంద్రం హస్తం పార్టీకి కేరాఫ్ అడ్రస్‌గా ముద్ర వేసుకుంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ గూటికి ఆ బడా నేత చేరడం వెనుక మతలాబు ఏముంటుందని ఆ పార్టీ కార్యకర్తలు గుసగుసలాడుకుంటున్నారు. ఈ విషయమై హై కమాండ్ ఏ నిర్ణయం తీసుకోనుందో తెలియాల్సి ఉంది. పార్టీ మారతారా? లేదా అన్నది మరికొన్ని రోజులు వేచి చూడాల్సిందే.

సేవాలాల్ స్ఫూర్తితో గిరిజనుల అభివృద్ధి



నవతెలంగాణ-పటాన్‌చెరు

బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ స్ఫూర్తితో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సంత్ శ్రీ సేవాలాల్ మహా రాజ్ 284 వ జయంతి వేడుకలను బుధవారం రాత్రి పటాన్‌చెరు పట్టణంలోని జిహెచ్ఎంసి మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దిన మహోన్నత నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ఎస్టీల ఆత్మగౌరవం పరిఢవిల్లేలా ఉద్యోగ, ఉపాధి, విద్య, క్రీడలు తదితర అన్ని రంగాల్లో కార్యక్రమాలు అమలుచేస్తూ వారి పురోగతికి బాటలు వేస్తోందన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో బంజారాల కోసం బంజారా భవన్ నిర్మించేందుకు స్థలం కేటాయిస్తున్నామని తెలిపారు. దీంతోపాటు ఐదు తాండాలలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్, భవాని మాతల దేవాలయాలను సొంత ఖర్చులతో నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. అభివృద్ధిలో బంజారాల భాగస్వామ్యం పెరగాలని అభిలాషించారు. పటాన్‌చెరు ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, రామ చంద్రపురం కార్పొరేటర్ పుష్ప నగేష్, భారతి నగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ విజయ్ కుమార్, డీఆర్‌డీఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, ఎంపీడీవోలు బన్సీలాల్, చంద్రశేఖర్, ఎంఈఓ రాథోడ్, వివిధ శాఖల అధికారులు, బీఆర్ఎస్ నాయకులు వెంకటేష్‌గౌడ్, చంద్రశేకర్, గిరిజన సంఘం ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ విద్యకు చిరునామా 'మాస్టర్ మైండ్స్'



నవతెలంగాణ-పటాన్‌చెరు

విద్యార్థులకు క్వాలిటీ ఎడ్యుకేషన్, ఇంటిగ్రేట్ సిస్టంతో ది మాస్టర్ మైండ్స్ విద్యాసంస్థలు ఉత్తమ విద్యకు చిరునామగా నిలుస్తున్నాయని ది మాస్టర్ మైండ్స్ విద్యాసంస్థల చైర్మన్ రాజు సంఘాని అన్నారు. గురువారం పటాన్ చెరు మండలం ఇంద్రేశం గ్రామంలోని ఆర్కే నగర్‌లో మాస్టర్ మైండ్స్ స్కూల్ నూతన బ్రాంచ్‌ని చైర్మన్ రాజు సంఘాని చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్కూల్ లోగోతో టి షర్ట్స్ ధరించి కాలనీలలో ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికి తిరిగి స్కూల్ కు సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజు సంఘాని మాట్లాడుతు విద్యార్థులకు ఎప్పటికప్పుడు నాణ్యమైన విద్యను అందిస్తూ 50 బ్రాంచీలకు పైగా ది మాస్టర్ మైండ్స్ స్కూల్స్ నడుపుతున్నామన్నారు. క్వాలిటీ ఎడ్యుకేషన్, ఇంటిగ్రేట్ సిస్టంతో సీబీఎస్సీ, ఐసిఎస్సి, ఐజిసిఎస్సి కోర్సులను కొనసాగించడం జరు గుతుందన్నారు. ముఖ్యంగా గ్రామీణ విద్యార్థులకు చదవులో మెలుకువలు నేర్పుతూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా చక్కటి చదువును అందజేస్తున్నామన్నారు. రోజు వారీగా విద్యార్థులకు చదువు డెవలప్ కావడానికి అవేర్నెస్ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. చదువుతోపాటు లైఫ్ స్కిల్స్ అందిస్తున్నట్టు చెప్పారు.మంచి గ్రామర్ తో ఇంగ్లీష్‌లో సీఎల్‌టీపి ప్రోగ్రాం చేపడతామని చెప్పారు.6 నుండి 10 వరకు విద్యార్థులకు ఐఐటి, మెడికల్ ఎంట్రన్స్ పైన ఫోకస్ పెట్టడం జరుగుతుందని తెలిపారు. సెంట్రల్ కార్యాలయం నుంచి టీచర్లకు ఎప్పటికప్పుడు పలు సూచనలు అందజే యడం జరుగుతుందని తెలిపారు. ఇన్చార్జి డైరెక్టర్ నాగరాజు మాట్లాడుతూ.. పటాన్‌చెరు పారిశ్రామిక వాడలో సామాన్య మధ్య తరగతి పిల్లలే ఉంటారని మరి ని దృష్టిలో ఉంచుకొని మెరుగైన విద్యను అందిస్తూ విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీసే విధంగా ప్రత్యేక కృషి జరుగుతున్నట్లు చెప్పారు. సంస్థ ప్రతినిధి రామకృష్ణ, ప్రధానోపాధ్యాయురాలు దీప, వివిధ బ్రాంచీల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గొర్రెకల్‌లో దేవి దేవతల విగ్రహాల ప్రతిష్టాపన



నవతెలంగాణ-వట్‌పల్లి

మండలంలోని గొర్రెకల్ గ్రామంలో గత రెండ్రోజులుగా దేవి దేవతల విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. నూతనంగా నిర్మించిన దేవాలయాల్లో గురువారం దేవత విగ్రహాలను ప్రతిష్టించారు. ఉత్సవాలను తిలకించేందుకు పరిసర గ్రామాల నుండి ప్రజలు తరలివచ్చారు. ఉదయం మొదలుకొని సాయంత్రం 10 గంటల వరకు దేవాలయాల వద్ద ఆధ్యాత్మిక సంగీతములతో పాటు భజనలు కొనసాగాయి. జనాలకు ఇబ్బంది కలగకుండా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పార్టీలకు కులాలకు కచ్చితంగా నిర్వహిస్తున్న ఉత్సవాలకు ఎంపీపీ పత్రి కృష్ణవేణి నర్సింలు, వైస్ ఎంపీపీ నాగరాణి బసవరాజు పాల్గొని దేవత విగ్రహాల దర్శనం చేసుకున్నారు.

ఒకే వేదికపై శేఖర్, నాగరాణి బసవరాజు..

రైతు సమన్వయ సమితి గ్రామాధ్యక్షులు పోలీస్ శేఖర్, వైస్ ఎంపీపీ నాగరాణి బసవరాజులు ఒకేసారి సంగమేశ్వర స్వామి ఆలయ నిర్మాణ ప్రతిష్టాపనలో ఏకదర్శనం చేసుకోవడం, ఒకే వేదికపై కనిపించడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. వారి ఇద్దరిదీ ఒకే గ్రామమైనప్పటికీ.. విబేధాలతో నాలుగేండ్లుగా విడివిడిగా పార్టీ కార్యక్రమాలకు హాజరవుతున్నారు. అలాంటి వారు ఒకే వేదికపై ఉండడంతో.. విభేదాలు తొలగిపోయాయా లేదా విభేదాలను పక్కన పెట్టారా అని స్థానికుల్లో చర్చ మొదలైంది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నవనిత సుభాష్ గౌడ్, పల్వట్ల గ్రామానికి చెందిన సుభాష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించిన ఎంపీడీఓ

నవతెలంగాణ-కల్హేర్

సిర్గాపూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని సర్పంచ్ తాండాలో రెండోరోజు కొనసాగుతున్న కంటి వెలుగు క్యాంపు శిబిరాన్ని ఎంపీడీఓ సుజాత గురువారం సందర్శించారు. అనంతరం రిజిస్ట్రేషన్ విధానాన్ని అయ్యార్ మిషన్‌తో కంటి పరీక్షలు నిర్వహించే విధానాన్ని పరిశీలించి.. సిబ్బందికి ఏమైనా సమస్యలు తలెత్తుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో సంపూర్ణ అంధత్వ నివారణ కొరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. 18 ఏండ్లు ప్రతీ ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండల వైద్యాధికారి డాక్టర్ విజయకుమార్, పిహెచ్ఎన్ నిర్మల, మండల హెల్త్ సూపర్వైజర్ సుగుణ, క్యాంపు మెడికల్ ఆఫీసర్ అరవింద్, అర్థమాప్టిస్ట్ సరిత, ఎంపిహెచ్ఏ మెయిల్ తారాసింగ్, రామ్ చందర్, ఏఎన్ఎంలు కవిత, కృష్ణవేణి, గంగమణి, శ్రీలత, సుజాత, క్యాంపు డీఈవో ప్రవీణ్, గంగాధర్, పంచాయతీ కార్యదర్శి అనిల్ భరత్, ఆశా, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



దొడ్డి కొమురయ్య కురుమ విగ్రహ ఆవిష్కరణ

నవతెలంగాణ-సదాశివపేట



కుర్మ సంఘం జిల్లా అధ్యక్షులు బూరుగడ్డ నాగేష్ కురు మ ఆధ్వర్యంలో ఈనెల 26న సంగారెడ్డి పట్టణంలో తెలం గాణ సాయుధ పోరాట యోధులు దొడ్డి కొమురయ్య కాంస్య విగ్రహ ఆవిష్కరణ, కురుమ సంఘం భవన నిర్మాణానికి భూమి పూజ ఉంటుందని.. ఈ కార్యక్రమాల్లో కురుమ కుల బాంధవులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని జిల్లా కురుమ సంఘం యువత అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ పిలుపుని చ్చా రు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైద్యారోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నారని, గౌరవ అతిథులుగా మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, కుర్మా సంఘం రాష్ట్ర అధ్యక్షులు యోగ్గే మల్లేశం కురుమ, సంగారెడ్డి ఎమ్మెల్యే తూర్పు జయప్రకాశ్ రెడ్డి, రాష్ట్ర చేనేత కార్పొరేషన్ చైర్మన్ చింత ప్రభాకర్, తదితర కుర్మా సంఘం నాయకులు హాజరవుతున్నారన్నారు. జిల్లాకు చెందిన కురుమ సంఘం నాయ కులు, కుల బాంధవులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

కంటి వెలుగు పేదల జీవితాల్లో వెలుగు



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

కంటి వెలుగు కార్యక్రమం పేదల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతున్నదని దుబ్బాక జెడ్పీటీసీ రవీందర్ రెడ్డి, ఏఎంసీ చైర్పర్సన్ చింతల జ్యోతి, ఎంపీటీసీ రామ్ రెడ్డి ,సర్పంచ్ తౌడ శ్రీనివాస్ అన్నారు. దుబ్బాక మండలం చీకోడ్ గ్రామంలోని రైతు వేదికలో గురువారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఉప సర్పంచ్ సుజాత మల్లేశం, ఎంపీడీఓ భాస్కర్ శర్మ, ఎంపీవో నరేందర్ రెడ్డి, కార్యదర్శి శిరీష్‌లతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం మరియు రైతు సమన్వయ అధ్యక్షుడు కొంగరి ముక్తారెడ్డి, కోఆప్షన్ మెంబర్ ఎండి ఇస్మాయిల్ , అంగన్వాడి టీచర్లు ఆశ వర్కర్లు, ఐకెపి పరశురాం , సీఏలు పద్మ ,రేణుక, మంజుల, ఏఎన్ఎమ్, ఆశ వర్కర్లు డాక్టర్ బృందం ఉన్నారు.

పెద్దల జ్ఞాపకర్థం భజన మండలి కళాకారులకు ప్రోత్సాహం



నవతెలంగాణ-తొగుట

పురాతన కళలను ప్రోత్సాహం కల్పించడం ఎంతో గొప్ప అవకాశమని గణపతి భజన మండలి సభ్యులు బండకాడి గణేష్ గౌడ్ అన్నారు. గురువారం మండలంలోని వెంకటరావుపేట గ్రామానికి చెందిన కంకణాల చెన్నమ్మ రామయ్య, పోచవ్వ నరసయ్యల జ్ఞాపకార్థం కొడుకు కంకణాల వెంకటయ్య సాయవ్వ, మనుమలు అంజనేయులు అర్చ న, అశ్విన్ రాజ్, దీక్షితులు గణపతి భజన మండలికి ప్రోత్సాహకంగా వీధి బాగోతంలోని స్త్రీ పాత్రల వేషధారణకు దుస్తులు, రూ.5,116 నగదు అందజేశారు. సంప్రదాయాలను, కళలను కాపాడటానికి తోడ్పాటును అందించిన కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బృందం సభ్యులు బొగ్గుల బాలయ్య,గజ్వేల్ స్వామి తదితరులు ఉన్నారు.

మల్లన్నను దర్శించుకున్న విదేశీయులు



నవతెలంగాణ -కొమురవెల్లి

కొమురవెల్లి మల్లన్నను అమెరికాకు చెందిన దంపతులు గురువారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అమెరికాలోని హెూయాయోకు చెందిన వినోద్ గొర్ల యాదవ్, నిక్కీ గొర్ల దంపతులు కుటుంబ సమేతంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్ స్వామి లడ్డు ప్రసాదం అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కొమురవెల్లి మల్లికార్జునస్వామి తమ కుల దైవమన్నారు. 2015లో దర్శించుకొని మొక్కుకోగా తమకు మంచి జరిగిందన్నారు. ఈసారి వచ్చి స్వామిని దర్శించుకొని మొక్కలు చెల్లించుకున్నామని తెలిపారు.

నేడు సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-మర్కూక్

మండలంలోని గంగాపూర్-యూసుఫ్ ఖాన్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు గంగాపూర్-యూసుఫ్ ఖాన్‌పల్లి బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు, ఆత్మ కమిటీ డైరెక్టర్ జంపల్లి శ్రీనివాస్ తెలిపారు. రైతు బంధువు, పేదల పెన్నిధి, జలప్రధాత కేసీఆర్ అన్నారు.

కంటి వెలుగు విజయవంతం



నవతెలంగాణ-బెజ్జంకి

పారిశుధ్య, గ్రామ పంచాయతీ, వైద్య సిబ్బంది అహర్నిశల కృషి, అధికారుల ప్రోత్సాహం వల్ల కంటి వెలుగు శిబిరం విజయవంతమైందని సర్పంచ్ ద్యావనపల్లి మంజుల ఆనందం వ్యక్తం చేశారు. గురువారం మండల కేంద్రంలోని బాలికల ప్రభుత్వోన్నత పాఠశాలలోని కంటి వెలుగు శిబిరం ముగింపు సందర్భంగా పారిశుధ్య గ్రామ పంచాయతీ, వైద్య సిబ్బందిని సర్పంచ్ మంజుల శాలువా కప్పి ఘన సన్మానించారు. ఎంపీటీసీ గుభిరే శారధ,వార్డ్ సభ్యులు హాజరయ్యారు. మండల పరిధిలోని దేవక్కపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ కరివేద విజయలక్ష్మి గురువారం ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాము,ఎంపీటీసీ నల్లగొండ లక్ష్మి,వార్డ్ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి,బీజేపీ కిసాన్ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి,వైద్య సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.

గాగిల్లాపూర్‌లో కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించిన ఎంపీడీవో

నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని గాగిల్లాపూర్ గ్రామంలో కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని మద్దూరు ఎంపీడీవో శ్రీనివాస్ గౌడ్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమానికి వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు గురికాకుండా చూసుకోవాలని కోరారు. పంచాయతీ కార్యదర్శి గద్ద వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కమాన్ నిర్మాణ పనులు ప్రారంభం



నవతెలంగాణ-మర్కూక్

మండల పరిధిలోని గణేష్ పల్లి వద్ద, అంగడికిష్టాపూర్ గ్రామంలో గల ఉమామహేశ్వర స్వామి దేవాలయ స్వాగత కమాన్ పున: నిర్మాణం కోసం గణేష్‌పల్లి సర్పంచ్ మెతుకు మంజుల శ్రీరాములు, అంగడికిష్టాపూర్ సర్పంచ్ దుద్దెడ లక్ష్మీ రాములు గౌడ్, ఆలయ చైర్మన్ బల్లి శ్రీనివాస్ గుప్తలు గురువారం పనులను కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ఉమా మహేశ్వర స్వామి ఆలయ చైర్మన్ స్వర్గం సత్యనారాయణ గతంలో నిర్మాణం చేపట్టారు. అంపూర్తిగా మిగిలి పోవటంతో వారి కుమారుడు స్వర్గం శ్రీనివాస్ పున: నిర్మాణం చేయించడానికి ముందుకు రావటం హర్షణీయమన్నారు. ఉపసర్పంచులు మహేష్,కొండల్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు స్వర్గం శ్రీనివాస్, హరికృష్ణ, కనకయ్య, కిష్టయ్య, వెంకటయ్య తదితరులున్నారు.

గర్భిణులకు గ్రీటింగ్ కార్డులు అందజేత



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం సిద్ధన్నపేట గ్రామంలో గర్భిణీ స్త్రీలకు గ్రీటింగ్ కార్డులను ఎంపీటీసీ బెదరు తిరుపతి ఇంటింటికి వెళ్లి గురువారం అందించారు. ఏఎన్ఎం సరస్వతి, హెల్త్ అసిస్టెంట్ భాస్కర్ భట్ల, ఆశా కార్యకర్తలు చంద్రకళ, మమత గర్భవతులకు ఆరోగ్య సలహాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రవి, నాయకులు బెదురు మల్లేశం, కనకా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈ కుబేర్‌లో ఉన్న పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

- టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కొడిపల్లి ప్రశాంత్ కుమార్



నవతెలంగాణ-చేర్యాల

ట్రెజరీల్లో ఆమోదం పొందినప్పటికీ ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో ఈకుబేర్‌లో బిల్లులు పేరుకుపోయాయని, వాటిని వెంటనే విడుదల చేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కొడిపల్లి ప్రశాంత్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గురువారం ప్రశాంత్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ సప్లిమెంటరీ బిల్లులు, పీఆర్సీ బకాయిలు, సెలవు వేతనాలు, మెడికల్ రీయింబర్స్‌మెంట్, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్, జీపీఎఫ్ వంటి బిల్లులన్నీ ట్రెజరీలో ఆమోదం పొంది నెలలు గడుస్తున్నా ఉపాధ్యాయుల ఖాతాల్లో జమకావటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్థిక సంవత్సరం ముగింపు దశలో ఆదాయపు పన్ను రిటర్న్‌లు సమర్పించే సందర్భంలో వ్యక్తిగత ఖాతాల్లో నగదు జమ కాకున్నా ట్రెజరీలో ఆమోదం పొందిందన్నారు. ఆ మొత్తాన్ని ఆదాయంలో చూపించి పన్ను కట్టాలంటూ అధికారులు ఒత్తిడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నగదు ఈ సంవత్సరం మార్చి 31లోగా ఖాతాలో జమవుతుందో లేదో తెలియదుగానీ.. ఈ సంవత్సరమే పన్ను కట్టాల్సి వస్తుందని ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. గతేడాది మార్చి 31లోపు నగదు విడుదల కాక పలు బిల్లులు రీవ్యాలిడేట్ చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ ఏడాది అలాంటి పరిస్థితి తలెత్తకుండా ఇప్పటివరకు ట్రెజరీల్లో ఆమోదం పొంది రాష్ట్ర ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్న అన్ని బిల్లులకు సంబంధించిన నగదును వెంటనే విడుదల చేయడానికి ప్రభుత్వం, ఆర్థిక శాఖ ప్రత్యేక చొరవ చూపాలని కోరారు.

ప్రమాద బీమా ప్రతి ఒక్కరూ చేసుకోవాలి

- ఏపీజీవీబీ సిద్దిపేట జిల్లా రీజనల్ మేనేజర్ రజాక్ పాషా



నవతెలంగాణ-మద్దూరు

ప్రమాద బీమా ప్రతి ఒక్కరూ చేసుకోవాలని ఏపీజీవీబీ సిద్దిపేట జిల్లా రీజినల్ మేనేజర్ రజాక్ పాషా కోరారు ఈ సందర్భంగా మద్దూరు మండల కేంద్రంలో ఏపీజీవీబీ మద్దూరు శాఖ ఆధ్వర్యంలో ఎస్బిఐ ప్రమాద బీమా ఇన్సూరెన్స్ లపై ప్రజలకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏపీజీవీబీ సిద్దిపేట జిల్లా రీజనల్ మేనేజర్ రజాక్ పాషా మాట్లాడుతూ బ్యాంకులో ఖాతా ఉన్నన ప్రతి ఒక్కరు ప్రమాద బీమా ఇన్సూరెన్స్ చేసుకోవాలని ఆయన కోరారు ఇటీవల రేబర్తి గ్రామానికి చెందిన డాకూరి అశోక్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో అతను బ్యాంకులో సంవత్సరానికి రూ.వెయ్యితో రూ.20 లక్షల ప్రమాద బీమా చెల్లించడంతో అతని భార్య నామినీకి రూ.20 లక్షల చెక్కు అందించినట్లు తెలిపారు. ధర్మారం గ్రామానికి చెందిన పల్లపు కనకయ్య అన్నే వ్యక్తి బ్యాంకులో రెండు లక్షల బీమాకు సంవత్సరానికి రూ.336 కట్టడంతో అతని భార్యకు రూ.రెండు లక్షల ప్రమాద బీమా చెక్కు అందించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రధానమంత్రి జీవనజ్యోతి ఇన్సూరెన్స్లు చేయించుకోవాలని కోరారు. బ్యాంకులో క్రాఫ్ లోన్ తీసుకున్నన ప్రతి రైతు రుణాలను సకాలంలో రెన్యువల్ చేసుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో మద్దూరు ధర్మారం జనార్దన్ రెడ్డి ,రవీందర్ రెడ్డి, బ్యాంకు మేనేజర్ హరిప్రసాద్, ఫీల్డ్ ఆఫీసర్ గణేష్, క్యాషియర్ గోపి, బ్యాంకు మిత్రాలు పిట్టల నరేష్, మంద భార్గవి, బొడికే ఎల్ల స్వామి, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు

శ్రామిక శక్తి తెలంగాణ బీడీ వర్కర్స్ యూనియన్ నాయకులను విడుదల చేయాలి

నవతెలంగాణ-దుబ్బాక రూరల్

శ్రామిక శక్తి తెలంగాణ బీడీ వర్కర్స్ యూనియన్ నాయకురాళ్ళు కామ్రేడ్ సామ అనసూయ, తోట వెంకటలక్ష్మిలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని ప్రజా సంఘాల ఉమ్మడి వేదిక నాయకులు ఖండించారు. దుబ్బాక మండల కేంద్రంలో గురువారం వారు మీడియాతో మాట్లాడారు. కామారెడ్డి కేంద్రంగా దశాబ్దాలుగా బీడీ కార్మికోద్యమంలో పని చేస్తున్న శ్రామిక శక్తి తెలంగాణ బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు సామ అనసూయ, రాష్ట్ర నాయకురాలు వెంకటలక్ష్మిలను ఈ నెల 13న కామారెడ్డి పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమని అన్నారు. అరవై ఏళ్ల వృద్ధాప్యంలో, అనారోగ్యంతో సతమతమవుతున్న వీరిద్దరిపై బెదిరింపులు, ట్రేస్ పాస్‌లతో పాటు ఆయుధాల కేసును మోపి అక్రమంగా నిర్బంధించడాన్ని వారు ఖండించారు. అక్రమంగా అరెస్టు చేసిన శ్రామిక శక్తి తెలంగాణ బీడీ వర్కర్స్ యూనియన్ నాయకులు అనసూయ, వెంకటలక్ష్మీలను బేషరతుగా విడుదల చేయాలన్నారు. విమలక్కతో సహా మిగితా వాళ్ల మీద పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు కూలీ పోరాట సమితి జిల్లా నాయకులు రెడ్డిపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎల్లన్న, శ్రామిక శక్తి తెలంగాణ బీడీ వర్కర్స్ యూనియన్ నాయకులు శ్రీదేవి, విఠల్, లక్ష్మణ్, హనుమంతు, పద్మ, ఏఐఎఫ్టీయూ నాయకులు మల్లేశం, ప్రజా సంఘాల నాయకులు మహేందర్, పీడీఎస్యు (విజృంభణ) నాయకులు మహేష్ తదితరులు ఉన్నారు.

జయప్రదం చేయాలని కరపత్రం ఆవిష్కరణ



నవతెలంగాణ-ములుగు

పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ములుగు మండల కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 21న మోడల్ టెస్టను నిర్వహించనున్నారు. ఈ మేరకు గురువారం సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ కల్పన చేతుల మీదుగా కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలపై అనునిత్యం ఉద్యమిస్తూ ముందుకు వెళుతున్న సంఘం ఎస్ఎఫ్ఐ అని అన్నారు. విద్యార్థుల ప్రతిభ ను గుర్తించడం కోసం ఫిబ్రవరి 21వ తేదీన మండల, జిల్లా స్థాయిలో నిర్వహిస్తుందన్నారు. విద్యార్థులలో ఉన్న భయందోలను పోగొట్టి విద్యార్థులలో ఉన్న ప్రతిభను ప్రోత్సహించడం కోసం ఎస్ఎఫ్ఐ కృషి చేస్తుందన్నారు. ఈ పరీక్షలలో మంచి ప్రతిభను కనబరిచిన వారిలో మండలానికి ముగ్గురుని ఎంపిక చేసి బహుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. విద్యార్థులు బంగారు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఎస్ఎఫ్ఐ నిర్వహిస్తున్న టాలెంట్ టెస్టులో అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తాడెం నరేష్ మాట్లాడుతూ నిరంతరం విద్యారంగ సమస్యలపై పోరాటమే కాకుండా విద్యార్థుల కోసం సేవా కార్యక్రమాలు, ప్రతిభ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు .ఈ కార్యక్రమంలో మండల నాయకులు రాజు, సాయి, మణికంఠ పాల్గొన్నారు

నేటి సీఎం జన్మదిన వేడుకలు



నవతెలంగాణ -గజ్వేల్

పట్టణంలో సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను శుక్రవారం నిర్వహిస్తున్నట్లు ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, ఆత్మ కమిటీ డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి తెలిపారు. గురువారం సీఎం మినీ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ స్థానిక నల్లా వాగు హనుమాన్ దేవాలయంలో ఉదయం 8.30 గంలకు మండల పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, కేక్ కటింగ్ చేస్తామన్నారు.అనంతరం ఉదయం 9.30లకు గజ్వేల్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్లో రక్తదాన శిబిరం కేసీఆర్ సాండ్ ఆర్ట్ ప్రదర్శన ఉంటుందన్నారు. ఉదయం 10.00 గం లకు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ నిర్వహిస్తున్నమన్నారు. ఉదయం 11.00 గం గజ్వేల్ స్పోర్ట్ స్టేడియంలో వికలాంగులకు మోటార్ సైకిళ్ల పంపిణి కార్యక్రమాన్ని చేపట్టనున్నామన్నారు. ఈ కార్యక్రమాలను జయప్రదం చేయాలని మార్కెట్ కమిటీ చైర్మన్, మండల ఎంపీపీ, జెడ్పీటీసీ, పీఏసీఎస్ ఛైర్మెన్‌లు, ఆత్మకమిటి చైర్మన్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు, వివిధకమిటీల డైరెక్టర్లు, సింగిల్ కో-ఆప్షన్ సభ్యులు, అన్ని గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

బీసీ కులాలను ఎస్టీ జాబితాలో చేర్చే తీర్మానాన్ని వెనక్కు తీసుకోవాలి

- గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీమా సాహెబ్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

తెలంగాణ రాష్ట్రంలో బీసీ జాబితాలో ఉన్న కులాలను ఎస్టీ తెగల జాబితాలో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు భీమా సాహెబ్ డిమాండ్ చేశారు. గురువారం హుస్నాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వాల్మీకి బోయలతో పాటు బేదర, కిరాత, మాలి, తలయారి, చుండు వాళ్ళు, కాయితీ లంబాడా, భాట్ మధురాలు, చమర్ మధురాలను ఎస్టీ జాబితాలో కలిపేందుకు పాలక పార్టీలు ఓటుబ్యాంకు రాజకీయాల కోసం ఉమ్మడి రాష్ట్రం నుంచి ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం గిరిజనులకు రిజర్వేషన్ పెంచకుండానే గత నెలలో కొత్తగా 15 బీసీ కులాలను ఎస్టీ జాబితాలో కలిపి గిరిజనులకు ద్రోహం చేసిందని ఆరోపించారు. వాల్మీకి బోయలను ఎస్టీలో కలిపేందుకు 2004లో వై ఎస్ రాజశేఖర రెడ్డి హైదరాబాద్ ఆంత్రో పాలజీ డిపార్ట్మెంట్, సీఎం కేసీఆర్ 2017 లో సెంట్రల్ యూనివర్సిటీ తో సర్వే చేయిస్తే గిరిజన తెగల లక్షణాలు లేవని అనివేదిక ఇచ్చింద న్నారు. ఆ కులాలను బలవంతంగా ఎస్టీ జాబితాలో కలిపేందుకు మరోసారి తీర్మానం చేయడం గిరిజనులకు మోసం చేయడమేనన్నారు. కేంద్ర ప్రభుత్వం సైతం ఈ సూత్రాలను పాటించకుండా ఇష్టానుసారం ఎస్టీ జాబితాలో కొత్త కులాలను కలుపుతోందని ఆవేదన వ్యక్తంచేశారు. కేవలం ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని కేంద్రానికి పంపకుండా వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేకపోతే గిరిజన సంఘాలను కలుపుకుని రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో గిరిజన సంఘము రాష్ట్ర నాయకులు శివరాజు, జిల్లా నాయకులు వెంకటేష్ నాయక్,ఇస్లావత్ రవీందర్,శ్రీనివాస్, సురేష్, తిరుపతి, నరేష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు

గంజాయి అమ్మిన ఇద్దరి అరెస్ట్



నవతెలంగాణ-చేగుంట

చేగుంట పట్టణ కేంద్రంలోని కంపెనీల వద్ద, ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో గురువారం ఇద్దరు గంజాయి విక్రయిస్తూ పోలీసులకు పట్టుబడ్డారు. ఎస్సై ప్రకాష్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం... చిన్న శంకరంపేట మండలానికి చెందిన ముఖేష్ పాతక్, చిన్న శంకరంపేట్ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన చాకలి సత్తయ్యలకు పది సంవత్సరాల నుంచి గంజాయి సేవించడం అలవాటు ఉంది. దీంతో పొలంలో గంజాయి చెట్లు పెంచుకొంటున్నారు. తాను కొంత సేవిస్తూ బయట ఇతరులకు విక్రయించేవాడు చాకలి సత్తయ్య. రెండు సంవత్సరాల క్రితం పద్మరయుని గుట్ట వద్ద ముఖేష్ పాతక్ తోడయ్యాడు. ఇద్దరు కలిసి గురువారం చేగుంట ఆర్టీసీ బస్టాండ్ వద్ద గంజాయి విక్రయిస్తుండగా పోలీసులు పసిగట్టి పట్టుకున్నారు. ఇద్దరినీ తహసీల్దార్ లక్ష్మణ్‌బాబు సమక్షంలో అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి సుమారు 500 గ్రాముల రెండు గజాలు సంచులను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు ఎస్సై ప్రకాష్ గౌడ్ తెలిపారు.

లక్కీడ్రాలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్‌లో పేదల కోసం కేటాయించే డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్దిదారులను గురువారం హుస్నాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో ఆర్డీవో హనుమంత రెడ్డి తహసీల్దార్, మున్సిపల్ అధికారుల సమక్షంలో లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేశారు. ఇటీవల హుస్నాబాద్‌లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు కోసం అధికారులు సర్వే చేసి 342 మందిని అర్హులుగా గుర్తించారు. అధికారుల సర్వేలో అవకతవకలు జరిగాయని సీపీఐ నాయకులు ఆర్డీఓ హనుమంత రెడ్డికి వినతిపత్రం అందజేశారు. లబ్దిదారుల ఎంపిక లక్కీ డ్రా ద్వారా చేయొద్దని, లక్కీ డ్రాను అడ్డుకుంటామని నాయకులు



ప్రకటించడంతో సీఐ ఎర్రల కిరణ్ ఆధ్వర్యంలో కార్యక్రమం ప్రదేశంలో బందోబస్తు చర్యలు తీసుకున్నా రు. సీపీఐ, వైఎస్ఆర్ మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఆందోళన చేసేందుకు సిద్ధం కావడంతో అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. ఆర్డీఓ హనుమంత రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాజ మల్లయ్య, తహసీల్దార్ సుల్తానా ఉన్నీసా బేగం, ఏసీపీ సతీష్ సమక్షంలో 264 మంది లబ్ధిదారులను లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేశారు. లబ్ధిదారుల ఎంపికలో ఎలాంటి అనుమానాలు ఉన్న తమ దృష్టికి తీసుకొస్తే పూర్తిస్థాయి విచారణ చేపడతామన్నారు.

స్వరాష్ట్ర సాధనతో గ్రామాల అభివృద్ధి

- జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి



నవతెలంగాణ-కొమురవెల్లి

స్వరాష్ట్ర సాధనతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని రసులాబాద్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. రూ16 లక్షలతో అంగన్‌వాడి బిల్డింగ్, రూ.20 లక్షలతో నిర్మించనున్న గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశారు. సర్పంచ్ పచ్చిమడ్ల స్వామి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. రసులాబాద్ నూతన గ్రామ పంచాయతీగా ఏర్పడిన తర్వాత గ్రామంలో సుమారు కోటి రూపాయల అభివృద్ధి



పనులు చేశామని తెలిపారు. అంతకు ముందు గౌరయపల్లిలో రూ 16 లక్షలతో అంగన్వాడి భవనం, రూ 10 లక్షలతో సిసిరోడ్డు పనులకు శంకు స్థాపన చేశారు కొమురవెల్లిలో కొనసాగుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తలారి కీర్తన, జెడ్పీటీసీ సిద్దప్ప, వైస్ ఎంపీపీ కాయిత రాజేందర్ రెడ్డి, గౌరయపల్లి సర్పంచ్ కృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు, ఆలయ చైర్మన్ గీస భిక్షపతి, ఎంపీటీసీలు కొయ్యడ రాజమణి, సాయిమల్లు, మండల బీఆర్ఎస్ నాయకులు తలారి కిషన్, మెరుగు కృష్ణ, రసులాబాద్ ఉప సర్పంచ్ సురేష్, ఎంపీడీవో అనురాధ, ఎంపీవో మంజుల, పీఆర్ఏఈ శివకుమార్, పంచాయతీ కార్యదర్శి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

18 సంవత్సరాల పైబడిన వారందరు కంటి పరీక్షలు చేయించుకోవాలి

- మున్సిపల్ చైర్ పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు



నవతెలంగాణ-సిద్దిపేట

రాష్ట్ర ప్రజల కంటి సమస్యలను దూరం చేసే లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించిన రెండో దఫా కంటి వెలుగు కార్యక్రమాన్ని 18 సంవత్సరాల పైబడిన సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు అన్నారు. పట్టణంలోని 10వ వార్డు బ్రాహ్మణ పరిషత్ భవనంలో వార్డ్ కౌన్సిలర్ బింగి బల్ లక్ష్మి రాజేశంతో కలిసి కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రి హరీశ్‌రావు సహకారంతో అవసరమైన ప్రతి వారికి కంటి అద్దాలు, మందులు అందజేసి ఆపరేషన్లు చేయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేరుగు రాజనర్సు, ఏఈ రంజిత్, ఏఎన్ఎంలు, ఆర్పీలు, మున్సిపల్, వైద్య అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రెండు వందల రోజులు..రెండు వందల పోస్టు కార్డులు

- మండలం చేయాలని సీఎంకు ఉత్తరాలు



నవతెలంగాణ-జగదేవపూర్

సీఎం కేసీఆర్ సార్.. మా తిగుల్ గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని కోరుతూ.. రెండు వందల రోజుల నుంచి రిలే నిరహార దీక్షలు చేస్తున్నాం. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పని చేసినం..మండలానికి కావాల్సిన అన్ని అర్హతలు ఉన్నాయి..కొత్తగా మండలం ప్రకటిస్తారని ఆశిస్తూ..ఉత్తరాలు రాస్తున్నాం..మా విజ్ఞప్తి.. మీ ప్రకటన కోసం ఎదురుచూస్తామని తిగుల్ మండల సాధన సమితి సభ్యులు పేర్కొన్నారు. జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఆగష్టు ఒకటి నుంచి తిగుల్ మండల సాధన సమితి ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు ప్రారంభించారు. గురువారం నాటికి రెండు వందల రోజులకు చేరడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావుకు రెండు వందల పోస్టు కార్డుల ఉత్తరాలను రాసి ప్రగతి భవనంకు పోస్టు ద్వారా పంపించారు. ఈ సందర్భంగా సర్పంచ్ భానుప్రకాష్ రావు, పీఏసీఎస్ డైరెక్టర్ భూమయ్య మాట్లాడుతూ తిగుల్ మండలం చేయాలన్న ఉద్యమం నేటిది కాదని మండలాల ఏర్పాటు నుంచి కొనసాగుతుందని చెప్పారు. మండలానికి కావాల్సిన అన్ని అర్హతలు ఉన్నాయని వివరించారు. గజ్వేల్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న సీఎం కేసీఆర్‌పైనే ఆశలు పెట్టుకున్నామని, మంత్రి హరీశ్‌రావు, అన్ని శాఖల అధికారులకు వినతిపత్రాలు అందించామని తెలిపారు. మండలంగా ప్రకటించే వరకు రిలే నిరాహారదీక్షలు చేస్తామని తెలిపారు.



అడ్డుకున్న పోలీసులు

తిగుల్ గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయలని కోరుతూ చేపట్టిన దీక్షలు రెండు వందల రోజులకు చేరడంతో తిగుల్ మండల సాధన సమితి సభ్యులు, గ్రామస్తులు గ్రామంలో నిరసన చేసేందుకు సిద్ధమయ్యారు. కాగా విషయం తెలుసుకున్న జగదేవపూర్ ఎస్ఐ కృష్ణమూర్తి, కానిస్టేబుల్‌లు తిగుల్‌కు చేరుకున్నారు. పంజాబ్ సీఎం, తెలంగాణ సీఎం కేసీఆర్ గజ్వేల్ పర్యటనలో ఉన్న క్రమంలో ముందు జాగ్రత్తగా పోలీసులు తిగుల్‌లో జరిగే నిరసనను అడ్డుకున్నారు. మండల సాధన సమితి సభ్యులకు పోలీసులు సర్దిచెప్పారు. కార్యక్రమంలో ఎంపిటీసి మంజుల మహేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ ఐలయ్య, మాజీ సర్పంచ్ ఎల్లయ్య, మండల సాధన సమితి సభ్యులు వెంకట్ గౌడ్, ఐలయ్య, నర్సింహ్మరెడ్డి, రాజు, వెంకట్, లింగం, మల్లేశం, బిక్షపతి, కరుణకర్ రెడ్డి, రమేష్, నవీన్, చంద్రారెడ్డి, పరశురామ్, ఈశ్వర్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి సహకరించాలి



నవతెలంగాణ-నంగునూరు

గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని సర్పంచ్ తిప్పని రమేష్ సూచించారు. నంగునూరు మండలం గట్ల మల్యాల గ్రామపంచాయతీ పాలకవర్గ సమావేశం గురువారం గ్రామ సర్పంచ్ తిప్పని రమేశ్ అధ్యక్షత నిర్వహించారు. గ్రామంలోని పారిశుద్ధ్యం, వాటర్ సప్లై, విద్యుత్ దీపాలు తదితర అభివృద్ధి కార్యక్రమాలు చర్చించి తీర్మాణాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అన్మాసు ప్రకాష్ రెడ్డి, వార్డు సభ్యులు రంగు వెంకన్న, బుద్ధి తిరుపతి, కుంభం శ్రీవాణి, తిప్పని తిరుమల, కోఆప్షన్ సభ్యులు తిప్పని మల్లేశం, గ్రామ పంచాయతీ కార్యదర్శి గీతామాలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-మర్కూక్

మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన రుద్రారం రాములు (55) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. గురువారం మర్కూక్ ఎంపీపీ పాండు గౌడ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి, రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు.

ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యాబోధన

పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు అనురాధ

నవతెలంగాణ-మిరుదొడ్డి

ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యాబోధన అందుతుందని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు అనురాధ అన్నారు. గురువారం మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవాన్ని నిర్వహించారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. పాఠశాల వార్షికోత్సవంలో ప్రజా ప్రతినిధులతో పాటు యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు. పాఠశాలలో చత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకుని విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలతోపాటు క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు గ్రామానికి చెందిన షేర్‌పల్లి రాజు సొంత డబ్బులతో బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని చదివినప్పుడే ఉత్తమ ఫలితాలు అందుతాయన్నారు. ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు అంకిత భావంతో బోధన చేయడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పుష్ప భాగులు, ఏఎంసీ చైర్మన్ సత్యనారాయణ, ఉపసర్పంచ్ ఉప్పలయ్య, చత్రపతి శివాజీ సేన గ్రామ అధ్యక్షుడు రవి, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పరశురాములు, గ్రామస్తులు శ్రీహరి, నవీన్ పలువురు పాల్గొన్నారు.



25 కిలోల అవాలతో 18 అడుగుల కేసీఆర్ భారీ చిత్రం



నవతెలంగాణ-గజ్వేల్

సీఎం కేసీఆర్ 69వ జన్మదినం సందర్భంగా గజ్వేల్ పట్టణంలో ప్రగతి సెంట్రల్ స్కూల్‌లో ఏకంగా 25 కిలోల ఆవాలను ఉపయోగించి 5 రోజులు శ్రమించి 18 అడుగుల అతి భారీ కేసీఆర్ చిత్రాన్ని చిత్రించి గురువారం ఆవిష్కరించారు. కళారత్న రాష్ట్రస్థాయి అవార్డు గహిత, శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షుడు రామకోటి రామరాజు ఈ చిత్రాన్ని చిత్రికంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ చిత్రాన్ని ప్రతి సంవత్సరం ఒక కొత్త ఆలోచనతో చేస్తున్నామన్నారు. గత 5 సార్లు చిత్రించానని, వడ్లతో ఒకసారి, బియ్యంతో ఒకసారి, సబ్బుబిళ్ల మీద, సునేరుతో ఒకసారి, 100కిలోల పసుపు బియ్యంతో ఒకసారి. ఇప్పుడు అవాలతో కేసీఆర్ రూపాన్ని అద్భుతంగా చిత్రించారు. కేసీఆర్ అభిమానులు తిలకించి మంత్రముగ్దులై కళాకారునికి అభినందనలు తెలిపారు.

విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-చేర్యాల

మండల పరిధిలోని వీరన్నపేట గ్రామంలో గురువారం నిర్వహించిన శ్రీ పర్వతాల మల్లికార్జున స్వామి విగ్రహ ప్రతిష్ఠ, స్వామి వారి కల్యాణ మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ సభ్యులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ కొమ్ము నర్సింగరావు, ఉమ్మడి వరంగల్ జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్ మంజ మల్లేశం, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సూర్ణ శ్రీకాంత్, సూర్ణ శ్రీశైలం, బొందుగుల రాములు, మహేష్, మెరుగు చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ



నవతెలంగాణ-తొగుట

మండలంలోని చందాపూర్ యూపీఎస్‌లో విద్యార్థులు గురువారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాపాధ్యాయులై ఉత్సాహంగా బోధన చేశారు. జిల్లా విద్యాధికారిగా అరవింద్, మండల విద్యాధికారిగా ఆదిత్యవర్ధన్, ప్రధానోపాధ్యాయులుగా ఆలేఖ్య విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గరిపల్లి సిద్దేశ్వర్, గ్రామ సర్పంచ్ బొడ్డు నర్సింలు, సహోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అఖిలభారత ఆటల పోటీలకు అటవీ కళాశాల విద్యార్థుల ఎంపిక





నవతెలంగాణ-ములుగు

అటవీ కళాశాల విద్యార్థులు షేక్ మహబూబ్ షాట్ పుట్ విభాగంలో, జి సంధ్య 1500 మీటర్స్ రన్నింగ్‌లో అఖిలభారత అగ్రికల్చర్ అంతర్ విశ్వవిద్యాలయాల పోటీలలో శ్రీ కొండ లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం తరఫున పాల్గొంటున్నట్లు అటవీ కళాశాల డీన్ ప్రియాంక వర్గీస్ తెలిపారు. ఈ నెల 20 నుంచి 24 వరకు హర్యానా రాష్ట్రంలోని హిస్సార్ హార్టికల్చర్ యూనివర్సిటీలో జరిగే పోటీలలో తమ విద్యార్థులు పాల్గొనడం పట్ల కళాశాల జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్ రావు, డిప్యూటీ డైరెక్టర్స్ వెంకటేశ్వర్లు నరసింహారెడ్డి విద్యార్థులను, ఫిజికల్ డైరెక్టర్ డా. కె. ప్రభు, పిఈటి ఎ.నరేష్‌లను అభినందించారు. చదువుతోపాటు అన్ని రంగాలలో విద్యార్థులను తీర్చిదిద్దే దిశగా ప్రోత్సహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ఆచార్యులు, సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం ధర్మారం గ్రామంలో సీసీ రోడ్డు పనులకు గురువారం సర్పంచ్ కుసలత మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశా రు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ఎంపీపీ లక్ష్మి బీలు నాయక్, జెడ్పీటీసీ మంగా శ్రీనివాస్ హాజరై కొబ్బరికాయ కొట్టి పూజ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే సతీష్ కుమార్ ప్రతి గ్రామాభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నారన్నారు. సతీష్ కుమార్ పాలనలో మండలంలోని ప్రతి గ్రామంలో సీసీ రోడ్డు పనులన్నీ పూర్తయ్యాయని తెలిపారు. అనంతరం ధర్మారం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని కూడా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కనకరాజు, మాజీ సర్పంచ్ బాలయ్య, వార్డు సభ్యులు రవి, పోశయ్య, సెక్రటరీ శ్రీకాంత్, మాజీ ఎంపీటీసీ రాయమల్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



నేడు సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-తొగుట : సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు బీఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని మండల పార్టీ అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి కోరారు. గురువారం విలేకరుల తో ఆయన మాట్లాడుతూ మంత్రి తన్నీరు హరీశ్ రావు, మెదక్ పార్లమెంటు సభ్యులు, జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల సీఎం కేసీఆర్ 69వ జన్మదినోత్సవం ఘనంగా నిర్వహించాలన్నారు. ఉదయం 9 గంటలకు రాంపూర్ క్షేత్రంలో ప్రత్యేక పూజలు, అనంతరం తొగుట కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, నామినేటెడ్ ప్రతినిధులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని అన్నారు.

పేద ప్రజల పొట్ట కొడుతున్న టీఆర్ఎస్ నాయకులు

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగయ్యపల్లి గోపి

నవతెలంగాణ-కౌడిపల్లి

ఎమ్మెల్యే మదన్ రెడ్డి అనుచరులుగా కొంతమంది పనిచేస్తూ రియల్ వ్యాపారం చేస్తున్నామని గ్రామీణ పేద ప్రజల భూములు లాక్కుంటూ పొట్ట కొడుతున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగయ్యపల్లి గోపి ఆరోపించారు. ఎమ్మెల్యే సొంత గ్రామమైన కౌడిపల్లిలో అభివృద్ధి జరగకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రజల సమస్యలు పక్కనపెట్టి వారి ఆస్తులు పెంచుకోవడం పనిగా భావించిన ఎమ్మెల్యేలు టీఆర్ఎస్ నాయకులు ప్రజల పొట్ట కొడుతున్నారన్నారు. టీఆర్ఎస్ పార్టీ నాయకులు చేస్తున్న అన్యాయాన్ని ప్రజలు ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారన్నారు. ఎమ్మెల్యే మదన్ రెడ్డి దత్తత తీసుకుంటాను అన్న గ్రామాలన్నీ అభివృద్ధికి అమడ దూరాన ఉన్నాయన్నారు. పేదలకు డబుల్ బెడ్ రూమ్స్, నిరుద్యోగ భృతి, ఉద్యోగాలు కల్పిస్తామని అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీని పెడచెవిన పెడుతున్నారని ఆరోపించారు. గ్రామపంచాయతీ వ్యవస్థను ముఖ్యమంత్రి కేసీఆర్ నాశనం చేశారని, ఉచిత హామీల పేరుతో గ్రామపంచాయతీల సర్పంచులకు అధిక భారం వేసి అప్పులపాలు చేయడంతో సర్పంచులు అప్పుల బాధకు లోనై ఆత్మహత్య చేసుకోవాల్సిన దుస్థితి నెలకొందని తెలిపారు. సొంత నియోజకవర్గంలో 8 సంవత్సరాలలో అభివృద్ధి చేసింది ఏమైనా ఉంటే కౌడిపల్లి బస్టాండ్ వద్దకు చర్చకు రావాలని ఆయన సవాల్ విసిరారు. కేంద్ర ప్రభుత్వం 2.80 లక్షల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేస్తే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం 20 వేల డబుల్ బెడ్రూమ్స్ నిర్మించింది, కానీ కొంతమందికి మాత్రమే ఇండ్లు ఇచ్చి చేతులు దులిపేసుకున్నారన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక పేదల భూములు లాక్కున్న వారిపై క్రిమినల్ కేసులు పెట్టి పేద ప్రజలకు అప్పగిస్తామని తెలిపారు. గ్రామాల్లో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందన్నారు. మండలంలో దళితులు లేరా దళితులు ఉంటే దళిత బంధు ఎంతమందికి ఇచ్చారో తెలపాలని ప్రశ్నించారు. ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే మదన్ రెడ్డిని ప్రశ్నించాలని ప్రజలను ఆయన కోరారు. ప్రజల సమస్యలు బయటకు తీయాలని ఉద్దేశంతోనే ప్రజాగోష బిజెపి భరోసా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్, నర్సాపూర్ బిజెపి నాయకులు మల్లేష్ గౌడ్, రఘువీరారెడ్డి, నర్సాపూర్ బిజెపి ఇన్చార్జ్ గోడ రాజేందర్, జిల్లా నాయకుడు కాజీపేట రాజేందర్, కౌడిపల్లి మండల అధ్యక్షుడు రాకేష్, శక్తి కేంద్రం ఇంచార్జ్ అశోక్, తదితరులున్నారు.



వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీ



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

పోతారం శుభం గార్డెన్‌లో గురువాం జరిగిన హుస్నాబాద్ మాజీ సర్పంచ్ కేడం లింగమూర్తి కుమారుని వివాహ వేడుకలకు కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి చిత్తరి రవీందర్, హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బంక చందు హుస్నాబాద్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిత్తారి పద్మ, కౌన్సిలర్స్ వల్లపు రాజు, పున్న సది లావణ్య, అక్కన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంగంపల్లి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

పేదింటి ఆడపిల్ల పెళ్లికి పదివేల ఆర్థిక సాయం



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని లద్నూర్ గ్రామానికి చెందిన మంద నరసమ్మ యాదగిరిల కుమార్తె వివాహానికి మద్దూరు వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశం రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డ పెళ్లికి తన వంతుగా సాయాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జీడి కంటి సుదర్శన్ ఎంపీటీసీ గుజ్జుక సమ్మయ్య మాజీ ఎంపీటీసీ సుందరగిరి పరుశరాములు గౌడ్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నంద శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు దండు సోమయ్య, కొమురవెల్లి దేవస్థానం డైరెక్టర్ కాసర్ల కనకరాజు తదితరులు పాల్గొన్నారు.